Reg. No. 1118.

Founder: K. NAGESWARA RAO.

ఆంధ్రపత్రిక

విడిపత్రిక అణా

Editor : S. SAMBHU PRASAD.

Vol. 29. * ANDHRA PATRIKA, MADRAS, THURSDAY, 11-6-42 * No. 72

313382

కాకససులో నాజీసేనల ప్రవేశము

అన్నపాలులో (అనపా) నోవోరాసికువద్ద దిగినట్లు విచీవార్త

అక్షరాజ్యాలు గెలువవు

మార్షలు పెటెయిను నమ్మకము

పెటెయినువె జర్మనీ ఒత్తిడి

అమెరికా పట్ల ఫ్రెంచిప్రజల అభిమానము

వాషింగ్టన్, జూన్ 10:—

అక్షరాజ్యములు గెలువజాలవని మార్షల్ పెటెయిను దృఢముగా నమ్ముచున్నట్లు విచీనుండి నమ్మకమైన వార్తలు వచ్చినవి. జర్మనీవారు తప్పక జయింతురని ఫ్రాంసు పతనానంతరము పెటెయిను తలచియుండెను. కాని, అక్షరాజ్యములు ఓడిపోక తప్పదని యిప్పుడాయన నమ్ముచున్నాడు. జర్మనీ తప్పక జయించునని లావలు, అడ్మిరల్ డార్లనుగారలు తలచుచున్నారు. మార్షల్ పెటెయిను దేశభక్తుడనియు, కుట్రబుద్ధికలవారు ఆయన చుట్టు చేరియున్నారనియు, జర్మనులు పెటెయినును ఒత్తిడి చేయుచున్నను ఆయన ఫ్రాంసుస్వాతంత్ర్యము రక్షింప ప్రయత్నించుచున్నాడనియు విచీ వ్యవహారములు బాగుగా తెలిసినవా రనుచున్నారు.

విచీయందలి అమెరికా రాయబారి ప్రకటన

వాషింగుటన్, జూన్ 10:—

విచీలో అమెరికా సం॥ రా॥ రాయబారిగానున్న అడ్మిరల్ లీహీ గారిని అమెరికా పిలిపించిరి. ఈ అడ్మిరల్ లీహీ గారు మంగళవారము నాడు పత్రికా ప్రతినిధుల సభిలో నీ క్రింది విధముగా చెప్పిరి:—

ఫ్రాంసులో అనేకసార్లు ప్రభుత్వములు మారినప్పటికిని ఈ ప్రభుత్వములతో 'డిప్లొమాటిక్' సంబంధములు (ఒకరి రాయబారుల నింకొక దేశములో నుంచుట) తెగకుండ నుంచుటవలన ఫ్రాన్సుప్రజలను క్రూరముగా హింసించుచున్న జర్మనుల నుండి ఉత్తరోత్తర తమకు విముక్తికలుగునని ఫ్రెంచి ప్రజలు పెట్టుకొన్న ఆశలకు దోహదమొసంగ వీలయ్యెను. ఫ్రెంచి ప్రజలలో నత్యధికసంఖ్యాకులు అమెరికాయెడల అభిమానము కలిగియున్నారు. మరియు, అక్షరాజ్యములు ఓడిపోవునను ఆశతో నున్నారు. మార్షలు పెటెయిను దేశభక్తుడే. ఫ్రాంసును అభివృద్ధిలోనికి తీసికొని రావలెనని ఆయనకోరుచున్నాడు. కాని దేశమును జయించిన జర్మనులు నిర్దాక్షిణ్యముగాను, నిరంతరముగాను ఆయనను ఒత్తిడిచేయుచుండుటచే ఆయన ఫ్రాంసు అభివృద్ధికి యెక్కువ పనిచేయజాలకున్నాడు. అమెరికా రాయబారి విచీలో నుండుటచేత అమెరికా సం॥ రా॥ల వైఖరిని ఫ్రాంసుకు తెలియజేయు నవకాశము కలుగుచున్నది. ఇండో-చీనా వినయమై ఫ్రాంసు జపాను దేశములు చేసికొనియున్న ఒడంబడిక తప్ప మాకు తెలిసినంతవరకు మార్షల్ పెటెయిను ప్రభుత్వము గైకొన్న మనేచర్యయు అక్షరాజ్యముల కెక్కువగా తోడ్పడియుండలేదు.

ఆస్ట్రేలియా ఉత్తరమున గొప్ప విమానయుద్ధము

శత్రుఫైటర్లు అమితంగా నాశనమైనవి

లండను, జూన్ 10:—

ఆస్ట్రేలియాలో మెకార్థరుసేనాని ప్రధాన కార్యాలయము నుండి:—

ఆస్ట్రేలియా ఉత్తరమున జరిగిన గొప్ప విమానయుద్ధ మొకటి నిన్న లే, సాలమువా మీదుగా బలమైన జపాను, మిత్రమండలి దళములకు జరిగినది. ఇవాళటి అధికార ప్రకటనలో ఒక్క పోరాటమునదే ఇంతకుముందెన్నడును లేనంత ఎక్కువగా శత్రుఫైటర్లు నాశనమొనర్పబడినవి. లేదా పాడుచేయబడిన వని తెలిపిరి. మిత్రమండలికి రెండు విమానాలు నష్టమైతే శత్రువుకు 13 నష్టమైనవి. ఆ దామాషా ప్రకారం విజయం కలిగినది. అందువల్ల కొత్త జపాను ఫైటర్లు దూరంగా, పడిగా, అద్భుతంగా విన్యాసములు చేయుచు నడవగలిగినా వాటికి కవచము లోప మని తేలినది.

శత్రుఫైటర్ల నాశనము

లండను, జూన్ 10:—

విమాన మంత్రివర్గమువా రిట్లు ప్రకటించిరి:—

ఇవాళ ఉదయం గస్తీ తిరుగుచుండిన స్పిట్ఫయిర్లు ఒక శత్రుఫైటరును నాశనంచేసినవి. ఇవాళ మధ్యాహ్నము స్పిట్ఫయిర్ల రక్షణక్రింద బోట్టను బాంబర్లువల్లి, లాన్సియన్ విమాన భూమిపై బాంబులు వేసినవి. రెండు శత్రుఫైటర్లు నాశనమొనర్పబడెను. మన బోట్టను బాంబరు ఒకటి తిరిగిరాలేదు.

అల్యూషియన్ స్థావరములను జపానువారు ఆక్రమించిరా?

జర్మను వార్తపై అమెరికను వ్యాఖ్య

మధ్య పసిఫిక్ ప్రాంతంలో ప్రశాంతత

మిడ్వేయుద్ధంలో వేలకొలది జపానీయులు నాశనమైరి

వాషింగుటన్, జూన్ 10:—

జపానువారు అల్యూషియను లంకలలో కొన్ని అమెరికను సైన్యస్థావరములను పట్టుకొనినట్లు జర్మనులు లోకప్రకటన జేసిరి. దానిపై యుద్ధశాఖ ప్రతినిధి ఇవాళఉదయం ఏమీ వ్యాఖ్యచేయలేదు.

నౌకాశాఖ ప్రతినిధి ఇట్లనెను:—"అలాస్కా భూమిమీద జపానీయులు యెవ్వరును అడుగుపెట్టినట్లు మాకు ఏమీ భోగట్టా రాలేదు. మా జలావాసప్రాంతములు, లంకలు, కొండలలో దేనిలోగాని ఇతరులకు ఆనాహూతులెవ్వరు రాలేదు. వారివల్ల బాధ కలుగలేదు."

సైనిక ప్రాముఖ్యంలేదు

లండను, జూన్ 10:—

అల్యూషియను లంకల సమూహములో కొన్ని చిన్నలంకలను ఆక్రమించినట్లు జపాను వారంటున్నారు. అందులో ప్రత్యేక సైనిక ప్రాముఖ్యము ఏమీలేదు. అపార పసిఫిక్ మహాసముద్ర ప్రదేశములో అతిరహస్యంగా అమెరికను జపాను నౌకాదళములు ఒకదాని నొకటి మించవలెనని పేనే పన్నాగములలో, జరిపే యుద్ధచర్యలలో ఇదిఒక యెత్తుమాత్రమే అయిఉండవచ్చును. జపానుకు 3000 మైళ్ల దూరమునన్న ఈ కొండల మయమయిన లంకలలో ఒకదానిలో కొంతమంది సైనికులను దింపుసంగతి చేరు; అక్కడ స్థావరముస్థాపించుట చేరు.

మధ్యపసిఫిక్‌లో ప్రశాంతత

మధ్య పసిఫిక్ ప్రాంతములో ప్రస్తుతము అంతా ప్రశాంతముగా నున్నదని ఇవాళ లండనులోని అమెరికను బృందములలో తెలిసినది.

మిడ్వే యుద్ధములోను, ప్రవాళ సముద్ర యుద్ధములోను, ఉభయపక్షములకు చెందిన నీళ్ల మీదనడిచే యుద్ధనావలు డీకొనలేదు. జలాంతర్గాములు వ్యవహరించుట తప్ప, యుద్ధమంతా విమానములు నావలపై దెబ్బతీయుటగాయుండెను. ఈ రెండుయుద్ధములుకూడ అధునాతన నౌకాసంగ్రామమునందు జలపరిశావలకు విమాన సహాయ ముండవలెనని నిరూపించుచున్నవని అనుకొంటున్నారు.

వేలకొలది జపానీయులు నాశనమైరి

పెరల్ హార్బరు, జూన్ 10:—

గతవారం మిడ్వేలంకదగ్గర జరిగిన యుద్ధంలో వేలకొలది జపానీయులు మడిసినట్లు అడ్మిరల్ నిమిట్జు ఇవాళ తెలిపిన అపారశత్రు నౌకానష్టముల అసంపూర్ణ లెక్కలబట్టియే తేలుచున్నది. శత్రుజగ నష్టము ఇంకాపూర్తిగా నిర్ణయంకాలేదు, కాని అమితంగా నుండగలదు.

రూజ్వాల్టు కథనము

వాషింగ్టను, జూన్ 10:—

ఇవాళ శ్వేతభవనమున పసిఫిక్ యుద్ధ కార్యాలయ సమావేశములో అధ్యక్షు రూజ్వాల్టు మిడ్వేయుద్ధం గురించి మంచి ప్రోత్సాహకరమైన సంగతులను తెలిపెను. 1 గంట సేపు సభజరిగిన తర్వాత, సభ్యులు ఉత్సాహముతో వెళ్లిరి.

అధ్యక్షుని నివేదిక అంతా పూర్తిగా మంచి వార్తలతో కూడినదే—ఇంతవరకు మనకు వచ్చిన మంచివార్తలతో తుల్యమైనవే. ఇంతవరకు వచ్చిన అన్నిటికంటె మంచి వార్తలే అధ్యక్షుడు తెలిపెను, అని న్యూజిలాండు మంత్రి నాష్ చెప్పెను.

మిడ్వే పర్యవసానంగా సెదర్లాండ్సు తూర్పు ఇండీసులలో పరిస్థితి కొత్త విధంగా కూరవచ్చును, అని సెదర్లాండ్సు రాయబారి నాడన్ తెలిపెను. కాని వివరించడానికి ఆతడు ఒప్పుకొనలేదు. అయినా, "అల్యూషియను లంకల గురించి మేము విన్న దికూడ ప్రోత్సాహకరంగానుండె" ననిఆతడు చెప్పెను.

ఖార్కోవ్‌పురంగంలో మరల యుద్ధ ప్రారంభము

సెబాస్టపూలుపై జర్మనుల వత్తిడి ఎక్కువగుట

జర్మనులు ప్రతిరోజు వేలకొలదిమంది మరణించుచుండిరి

రష్యనులకు సప్లయిల కొరతలేదు

విచీ, జూన్ 11:—

క్రిమియా తూర్పుభాగమగు కెర్చ్‌నుండి, కెర్చ్‌సముద్రము దాటి, కాకససు రాష్ట్రభాగమగు టామాన్ ద్వీపకల్పములో జర్మనుసేనలు దిగినవనియు అన్నపాలు అనుచోటును ఆక్రమించుకొనినవనియు టర్కీనుండి వచ్చిన ఒకవార్తను విచీ వార్తాసంఘము ప్రకటించినది. ఈ అన్నపాలు అనపాకు నామాంతరమై యుండును. ఇది క్రిమియాకు 50 మైళ్ల దూరము.

కాకససురాష్ట్రముయొక్క నల్లసముద్రపు కోస్తాలో గల రేవుపట్టణములన్నిటిలోను పెద్దదైన నోవోరాసికకు అన్నపాలు 25 మైళ్లదూరము మాత్రమే. కాబట్టి అన్నపాలునుండి నోవోరాసికను పట్టుకొనుట జర్మనులమరుసటిప్రయత్నము కావచ్చును.

మాస్కో, జూన్ 10:—

రష్యాయుద్ధము బాగా ముమ్మరమైనది. కాకససులో జర్మను లడుగుపెట్టిరి. క్రిమియా పశ్చిమభాగములో సెబాస్టపూలు చుట్టడిని జర్మనులు తీవ్రముగా కొనసాగించుచున్నారు. ఇంకను ఉత్తరమున దక్షిణ రష్యాలో యూక్రేనుభాగమగు ఖార్కోవ్‌పురంగంలో ఈ మధ్య అణగిపోయిన స్థలేయుండి మరల యుద్ధము ప్రారంభమైనది.

కాకససు రంగం

అన్నపాలు అను పేరుగల అనపాలో నుండి సముద్రతీరము వలదు. జర్మనుసేనలు దినుటకు బాగా వసతిగా నున్నది. ఆరోగ్యము కోల్పోకుటకుగాను విశ్రాంతి తీసికొను నిమిత్తం రష్యను ప్రజలీస్థలమును ఇంతవరకు ఉపయోగించుచుండిరి.

సెబాస్టపూలు రంగం

మాస్కో, జూను 10:—

క్రిమియా పశ్చిమభాగమున గల నల్లసముద్రపురేవు పట్టణమగు సెబాస్టపూలను భూమార్గముగా వచ్చిన జర్మనుసేనలు చుట్టడి వేయుటకు తీవ్రముగా ప్రయత్నించుచున్నది. జర్మను సైనికపంక్తులను ఫిరంగి గుండ్లవరంపరలచే చెదరగొట్టినట్లును, ఒక జర్మను సైనిక రెజిమెంటును పూర్తిగా తుడిచివేసినట్లును రష్యనుప్రకటన తెలుపుచున్నది. శత్రువుకు విపరీతమగు నష్టము కలిగెను.

క్రొత్త జర్మనుసేల రాక

సెబాస్టపూలు దాడికొరకై జర్మనులు క్రొత్తసేనలను తెచ్చుచున్నారు. గాని సెబాస్టపూలును ప్రాణప్రదముగా రక్షించుచున్న రష్యనుసైన్యము జర్మనుదాడులన్నిటిని తిరుగగొట్టెనని ప్రవ్దా పత్రిక యుద్ధరంగమునుండి సమాచారము తెలిసినది.

ప్రతిరోజు 2500 మంది జర్మనుల మరణము

సెబాస్టపూలును పట్టుకొనవలెనను పట్టుదలతో పోరుచున్న జర్మనులు రోజుకు 2500 మంది చొప్పున మరణించుచున్నారు. ఇంతవరకు సెబాస్టపూలువద్ద జరిగిన యుద్ధము జర్మనులకు అననుకూలముగా నుండుటవల్ల హిట్లరు పరువుప్రతిష్ఠలు క్షీణించెను. కనుక తన ప్రతిష్ఠను నిలుపుకొనుటకై ఎట్లయినను సెబాస్టపూలును వశపరచుకొనవలెనని హిట్లరు పట్టుపట్టెను.

ఇచ్చటి రష్యనుసేనలు జర్మనులను నిలువరించి తమను తాము రక్షించుకొనుటతో ఊరకొనక తిరుగుదాడులు గూడ గావించుచున్నట్లు తెలియవచ్చినది. రష్యాలో ఇతరరంగములలో జర్మనుల ఆశక్తతను మరుపరచుటకై ఇచట విజయము సాధించబడాయిగా ప్రకటించుకొనుట హిట్లరు సంకల్పము.

సెబాస్టపూలు రేవులనుండి జర్మనుల చుట్టడిలో నుండియు లొంగిపోక పేరు నిలబెట్టుకొనెను.

లక్ష జర్మనుసేన

ఇప్పుడు సెబాస్టపూలు చుట్టు నున్న కోటలబంధ్రములను భేదించుటకు సుమారు లక్ష జర్మనుసేన వినియోగింపబడుచున్నది. పలపలనున్న ఈ కోటలదగ్గరనుండి సెబాస్టపూలు పట్టణము చేరుకొనుటకు ఒక గంట కన్న ఎక్కువసేపు ప్రయాణము చేయనక్కరలేదు.

సముద్రము మీదుగా రష్యనులకు సప్లయిలు

నల్లసముద్రము మీదుగా సెబాస్టపూలులోని రష్యనులకు ఆయుధ సామగ్రియు, ఇతర సప్లయిలును వచ్చుచున్నవి. సముద్రమార్గమునమీద జర్మనులకు పట్టులేకపోవుటవల్ల జర్మను లీనావలను ఏమియు చేయగలుగుటలేదు.

ఖార్కోవు రంగము

మాస్కో, జూన్ 10:—

ఖార్కోవ్‌పురంగంలో జర్మనుసేనలను జర్మనుపక్షసేనలను చాడులు ప్రారంభించిన వనియు రష్యను లెదుర్కొనుచున్నారనియు రష్యను సైనికప్రకటనలో కలదు.

ఇతర రంగములు

లెనిన్గ్రాదు రంగంలో కొలది పోరాటము తప్ప యితర విశేషము లేమియు లేవని రష్యను రేడియో తెలియజేసెను.

కాలినిన్‌రంగములో ఒకచోట ఈనెలలో 18 జర్మను ఫిరంగి పంక్తులను 10 మార్టార్ ఫిరంగి పంక్తులను, 32 మరఫిరంగులను, 3 టాంకు విధ్వంసక ఫిరంగులను రక్షణకై జర్మనులు చేసిన నిర్మాణములు పడుచైదును, శత్రుకందకములు 16 ను నాశనమైనట్లు రష్యనులు ప్రకటించిరి. అచ్చటి యుద్ధతీవ్రతదీనిని బట్టి గ్రహించవచ్చును. రష్యను గస్తీసైనికులు శత్రువులున్న స్థలములలో చాలాదూరము చొచ్చుకొనిపోవుచున్నారు.

చాటుమాటు యుద్ధము

జర్మనుసేనల వెనుకటిచేరి చాటుమాటు యుద్ధముసాగించు రష్యను గోరిల్లాసైనికుల పరాక్రమము జర్మనులకు రానురాను దుస్సహముగా నున్నది.

టైఫాయిడుకు ప్రతిక్రియ

టైఫాయిడుజ్వరమువల్ల వెనుకటియుద్ధములలో రష్యనులు చాలామంది మరణించుచుండిరి. ఇప్పుడు అట్లు జరుగకుండ తగిన టీకాలు విధానమును ఒక రష్యనుశాస్త్రజ్ఞులు కనపట్టెను.

రష్యాకు సప్లయిలు

బ్రిటిషుమంత్రిప్రసంగం

శ్రేష్ఠమైన టాంకులు తయారగుచున్నవి

బ్రిటను అమెరికా సమిష్టి ఉత్పత్తి కార్యక్రమ ప్రశంస

వాషింగ్టను, జూన్ 10:—

రష్యాకు ఎక్కువగా సప్లయిపంపవలెను. ఉత్తర మార్గముగా రష్యాలోని మూర్మాంస్కుకు బ్రిటను అమెరికాలనుండి నావలపై సప్లయిలు పంపుట అతికష్టమైన కార్యమైనప్పటికిని దీనిని మేము నిర్వహించి తీరెదము. 'సోర్సెసు బోర్డు' అను పేర అమెరికా సంయుక్తరాష్ట్రములలో ఏర్పడిన సంఘము యుద్ధతంత్రమును గురించియు యుద్ధసామగ్రి ఉత్పత్తిని రెంటిని కలసి విచారించును. ఈ రెంటిలో ఒకదానిపైనఒకటి ఆధారపడియున్నవి. కనుక వాటి రెంటిని కలిసి చర్చించుట అవసరము. ఈ సంఘములో బ్రిటను ప్రతినిధులును అమెరికా సంయుక్తరాష్ట్ర ప్రతినిధులును వుందురు.

బ్రిటనునుండి పోవునావలు అమెరికా సంయుక్త రాష్ట్రములకు కావలసిన కొన్ని పదార్థములు సప్లయి చేయుచో, అమెరికా సంయుక్త రాష్ట్రముల కోస్తాలో ఒకచోటనుండి ఇంకొకచోటికి వస్తువులు చేరవేయవలసిన అవసరముండదు. అమెరికా సంయుక్తరాష్ట్రముల కోస్తాతీరములకు పనియుండదు. వాటిపై సప్లయిలను ఎక్కించి రష్యాకు పంపవచ్చును.

బ్రిటను అమెరికా సంయుక్త రాష్ట్రములు యుద్ధసామగ్రి ఉత్పత్తినియమన ఒక సమష్టి కార్యక్రమముప్రకారము పని చేయుట చాలా ప్రయోజనకారి.

బ్రిటను అమెరికా సంయుక్తరాష్ట్రములలో టాంకులు మంచిరకములవి తయారగుచున్నవి. పొల్లుపోవుటాంకు ఒక్కటైనను లేదు. ఉత్పత్తి నియామకము ప్రకారము జరుగుచున్నది.

అమెరికా సంయుక్త రాష్ట్రములలోనున్న బ్రిటిషు ఆయుధోత్పత్తి శాఖా మంత్రియగు అలివర్ లిటిల్టనుగారు ఇట్లు ప్రసంగించిరి.



అడ్మిరలు సర్ జేమ్సు సోమరువిల్లిగారు

బ్రిటిషు తూర్పు నౌకాదళప్రధాన సేనాని. అదివరకు మధ్యధరాసముద్రము పడమర నౌకాదళాధిపతిగా నుండిరి. వయస్సు 59.



పప్పులా లేక ఆహారమా?

పండ్లు, కూరగాయలు లేకపోయినను అలవాటుపడిన గ్రామస్థుడు గడుపుగొనగలడు కాని—నీవు మాత్రము నిజముగా కష్టపడుతావు. అయితే నీకు చిన్నతోట ఒకటి ఉంటే కావలసిన కూరగాయలు, పండ్లు పండించుకోవచ్చును.

అరటికాయలు, ఉల్లిపాయలు, బంగాళాదుంపలు సాధారణముగా ఎక్కడైనను పెరుగుతవికాని నీకు మంచి ఆరోగ్యకర భోజనము కావలెనంటే కొన్ని పచ్చని కూరగాయలు అత్యవసరము. కనుక ఇప్పుడే వానలు ప్రారంభించేలోపల నీతోటలో కూరగాయలు వేయడము మొదలుపెట్టు.

అధిక ఆహారము పండించుడు.

హిందూ దేశపు యుద్ధదళమును తయారుచేయుడు.

EDUCATIONAL.

"1ST JULY 1942: FRESH Sessions: Radio Servicing, Wireless Telegraphy, Electrical Engineering, AMIEE - Govt. & London exams - prospective careers - Intensive training in theory & practical work. RADIO ELECTRIC INSTITUTE, Lamington Chambers, Bombay4."

వార్ధా ట్రెనింగ్ స్కూలు

మద్రాసు రాజధానిలో ఇది ఒక్కటే.
(ప్రభుత్వంవారిచే రికగ్నైజ్ చేయబడినది)

ఆంధ్ర జాతీయకళాశాల

మచిలీపట్టణము.

1942 సం. జూన్ 15తేదీన తెరువబడును.

సెకెండరీ గ్రేడ్ ట్రెయిన్‌డు ఉపాధ్యాయులనుండి మాత్రమే దరఖాస్తులు కోరబడుచున్నవి. నిర్ణీత దరఖాస్తు ఫారములు, ప్రిన్సిపాలు వద్ద నుండి తెప్పించుకొనవచ్చును. పదరు నిర్ణీతఫారములలోనే దరఖాస్తులు పంపుకొనవలెను మైడెడ్ స్కూలు ఉపాధ్యాయులకు ప్రభుత్వమువారు నెలకు రూ. 10/-లు స్టైఫెండులు మంజూరు చేయుదురు. ఉత్తమమైన హాస్టలు సౌకర్యము సమకూర్చబడును

నోటీసులు

గుత్తి డి॥ ము॥ కోర్టులో
S. C. 63/1942

వాది:—బాకిబండ తేమ్మ పాకిన్ మద్దికేర అగ్రహారం, పత్తికొండ తాలూకా.

ప్రతివాది:—భట్టు నూరప్ప కుమార్తె శాంతిప్ప సాకిన్ యర్రదమ్మరాజు చెరువు గుత్తి తాలూకా.

పై నంబరులోని పాది ప్రతివాది పై గుత్తి డి॥ మునసఫు కోర్టులో రు. 177 లకు దావావేసి రెండుసార్లు సమనులు పంపిన జారీ కానందున కోర్టువారి పబ్లికేషన్‌కు వుత్తర్వు చేస్తూ 16-6-42 తేదీలు వాయిదా వేసినారు అందుకు నీ ఆక్షేపణ యేమైన వున్నయెడల పై తేదులు కోర్టుకు హాజర్ ఆక్షేపించుకోవలెను లేనియెడల ఎక్‌పార్టీ చేయుదురు.

గుత్తి 10-6-42 } కె. హెచ్. కె. రావు, వాది వకీలు

అమలాపురం డి॥ ము॥ కోర్టులో
I. A. No. 666/1941 O. S. No. 45/40

వాది:—మట్టపర్తి రామన్నగారు.

ప్రతివారులు:—2. మామిడిశెట్టి వీరస్వామి, 4. ఈ వెంకన్న, సా॥ అల్లవరం శివారు పెదుళ్లపాడు.

వాది 2 and 4 ప్రతివాదులు పై రాలపైన పొందిన బ్రిటిమినరీ డిక్రీ బట్టి ఘయినలు డిక్రీ చేయించుమని పిటిషను పై కోర్టులో దాఖలుచేసి యున్నందున 2 and 4 ప్రతివాదులు తమకు గల ఆక్షేపణలు తెలియచేసుకొనుటకు గాను 2-7-1942 సం॥రం తేదీకి వాయిదా కేటుబడినది. గాన 2 and 4 ప్రతివాదులు స్వయముగా గాని, వకీలు ద్వారా గాని పై కోర్టులో వాయిదా రోజున హాజరై వారికి గల ఆక్షేపణలను తెలియచేసుకోవలెను. లేని యెడల సదరు హీలు పరీక్షమంజూరు తీర్మానించబడునని యింగుమూలంగా తెలియచేయడమైనది.

బి. యస్. శాస్త్రి, బి. ఎ. బి. ఎల్., వాది వకీలు.

శాస్త్రీయమైన హోమియోపతి మందులు, గ్రంథములు, మందులపెట్టెలు మొదలగునవి సరసమైన ధరలకు దొరుకును.
డాక్టరు లంక రామారావు,
కానూరగ్రహారము, కానూరుపోస్టు.

బహిష్టు, గర్భము ఏ కారణముచే నైనను 4, 5, మాసములుగా బలిచిపోయినను "రుతు ప్రవర్తిని", గర్భస్రావంటంట కిలస్టర్లు, నివారించును. వెల రు. 2/- పోస్టేజి 0-8-0
సంతాన నిరోధము "పర్యాప్తి" గర్భస్రావంటంట కిలస్టర్లు గర్భస్రావాదు. ఆరోగ్యమును, చిరకాల సరసమును ప్రసాదించును. శాశ్వతముగా నుండుటకు రు. 3/- తెల్కాలికము రు. 1-8-0. పోస్టేజి వేరు. ఇంగ్లీషులో వ్రాయుదు.
KAVIRAJ R. CHAKRAVARTHY,
24, Debendra Ghosh Road(A.P.M.)Calcutta
Phone South 308.

మీబిడ్డ ఆరోగ్యమునకు తల్లిపాలే అవసరము
పండిత నోరి రామశాస్త్రులవారి
క్షీరవర్ధని
తల్లిపాలను వృద్ధిచేయును
ఆయుర్వేద నిలయం, బెజవాడ.

గంటల పంచాంగం

చిత్రభానుసం॥ జ్యేష్ఠబ॥ చతుర్దశి 1942 సం॥ జూన్ 12 శుక్రవారం

ఉ॥ నక్షత్రం రా॥ 11-7 కృ॥ ప॥ 11-19 వర్జ్యం తె॥ 4-58 మొ॥

బ॥ అమావాస్య జూన్ 13 శనివారం

శ॥ అమా॥ రా॥ 1.4 రో॥ ప॥ 1-48 వర్జ్యం శేషం ఉ॥ 6-44 కు॥ వ॥ రా॥ 8-0 మొ॥ 9-46 కు॥

ఆంధ్రపత్రిక

1942 సం॥ జూన్ 11-వ తేది గురువారము

ఆంధ్ర పేపరు మిల్లు

ఆంధ్ర పేపరు మిల్లు వ్యవహారముల గురించి శ్రీ వెంకాజీగారు గావించిన విజ్ఞప్తి వేరొకచో, పాఠకులు గాంచగలరు. తగినంత కాగితములేక ప్రజలును ప్రభుత్వమువారును గూడ సమస్తకష్టములను పడుచున్న ప్రస్తుతపరిస్థితులయందు గూడ, రోజుకు 10 టన్నుల కాగితమును ఉత్పత్తిచేయగల ఈయంత్రాలయము, మూసిపెట్టబడి యుండటెంతయు శోచనీయము. చెన్నరాజధానియందు ప్రజలు గతవత్సరము రు 59 లక్షలు విలువగల కాగితమును కాగితపు అట్టలను విదేశములనుండి దిగుమతి చేసికొనిరి. ఇపుడు, దిగుమతులకు నౌకాసౌకర్యములు లేకపోవుటచేతనూ, ఆసియారంగములయందు దిట్టలవలె జపాను విజయములవలన నేమి, చెన్నరాజధాని రేవులలో కాగితపు దిగుమతులు చాలవరకు నిలిచిపోయెను. ఇతర రేవుల మీదుగా ఇపుడు వచ్చుచున్న సప్లయిలు ఎంతకాలము సాగునో చెప్పుటకు వీలులేదు. ఇట్టిస్థితిలో, దేశమునందుగల ప్రతి అవకాశమును ఉపయోగించుకొని, కావలసిన సరకును స్థానికముగనే ఉత్పత్తి చేసుకొనుటకు ప్రయత్నింపవలసియున్నది.

ఈ మిల్లును పూర్తిగ పని చేయించునెడల, ఈ రాష్ట్రమునకు గావలసిన సరకులో మూడవవంతు ఈ మిల్లునుండియే సప్లయి కాగలదు. ఇట్టి సందర్భమున భారత ప్రభుత్వమువారు ఆంధ్ర పేపరు మిల్లును స్వాధీనపరచుకొని ఉత్పత్తిని ప్రారంభించుటుచితము గాదా! భారతప్రభుత్వమువారీ విధముగనే, బెంగుళూరునందలి విమాననిర్మాణశాలను స్వాధీనపరచుకొని స్వయముగ నిర్వహించుచుండిరి. విమాననిర్మాణమువలె కాగితముల ఉత్పత్తి ప్రత్యక్షముగ యుద్ధపరిశ్రమకాకపోయినను, యుద్ధనిర్వహణమునకును, ప్రజలకును గూడ కాగితము ప్రధానావసరములలో నొకటి. కేంద్రప్రభుత్వమువారీ పరిశ్రమను స్వయముగ నిర్వహింపజూచినచో, రాష్ట్రీయప్రభుత్వమువారైన ఈపనికి పూనుకొననలెను. తగినంత ఖర్చు లేక, రాష్ట్రీయాదాయమున చాల మొత్తములు నిలిచిపోవుచున్నవి. అందుచే పెట్టుబడివిషయమున గూడ ప్రభుత్వమున కెక్కువ కష్టముండదు. కనుక, ఈమిల్లులను తెరచి పని సాగించునటుల, మిల్లు పరిపాలకులను ప్రభుత్వమువారు హెచ్చరించెదరనియు, వారందు కంగీకరింపనియెడల, తామే స్వాధీనపరచుకొని, పనిని సాగించెదరనియు ఆశించెదము.

కకేసియాపై దండయాత్ర

జర్మనుసేనలు, కర్చిద్వీపకల్పమునుండి, కకేసియా తీరమున గల అనపా రేవునందు దిగినటుల అంకారావార్తలు దెలుపుచున్నవి. కార్కోవురణగమున గూడ, జర్మనులు రష్యనుదాడుల తిరుగగొట్టుటతో సంతృప్తిపడి యూరకొనక, ఇపుడు తామే రష్యనుస్థావరములపై వ్యగ్రమగు దండయాత్రల ప్రారంభించినటుల రష్యను అధికారులు దెలుపుచున్నారు. ఇది నిజమగుచో, కకేసియాపై ఆక్సిసు నాయకు లింతకాలముగ నాలోచించుచున్న దండయాత్ర ప్రారంభమైన దని చెప్పవచ్చును.

ఈ దాడి, మిత్రమండలి చాల నెలలుగ యెదురు చూచుచున్నదే గాని కొత్తదిగాదు. ఆరునెలలక్రింద నాజీసేనలు, డానెట్స్ ప్రాంతమున రాస్టావునగరమును, క్రైమియాలో కర్చిప్రాంతమును మొదటిసారి ఆక్రమించుకొనినపుడే, ఈ దండయాత్ర ప్రారంభమగునని అనుకొనిరి. కాని హిట్లరుపుడు శీతకాలమునకు జడిసి ఆ ప్రయత్నము తాత్కాలికముగ విరమించుకొనవలసి వచ్చెను. ఈ ఆరునెలలలోనూ, సోవియటు అధికారులు, రాస్టావు కకేసియా ప్రాంతములలో బలములు కేంద్రీకరించుకొని సిద్ధమైరి. బ్రిటిష్, అమెరికను సేనలు గూడ కకేసియా, ఈరాన్ ప్రాంతములను ప్రవేశించి, ఆ మార్గమున ఆక్సిసుసైన్యము మధ్యప్రాచ్యరంగమును ప్రవేశించకుండ నిరోధించుటకు సిద్ధమగుచున్నవి. అందుచే, కకేసియా విషయము ప్రవేశించు నాజీసేనలు బ్రహ్మాండమగు ప్రతిఘటనను ఎదుర్కొనవలసివచ్చును.

వ్యాఖ్యలు-విమర్శలు

వొకపూట తింటే వొకపూట పస్తుపడకోవలసిన ప్రజలు లక్షలకొలది దేశంలో వుంటూవుండగా, ఎక్కువ తిని జబ్బులు తెచ్చుకునేవాళ్లూ, తిన్నంత తిని పారేసినంత పారేశే అలవాటుకలవాళ్లూ ఎంతమందో దేశంలో వుండటం మనమందరం కూడా సిగ్గుపడాల్సిన విషయం. కార్యకర్తలమన్నవాళ్లూ, విందు సందర్భాల్లోనూ ఈ దురలవాటు మరింత హెచ్చు. కడుపుపెట్టినట్టు కంచంవదిలిపెట్టి లేచిపోవడం కొన్ని యిండ్లల్లో కొందరు దర్జాకు లోపంగాకూడా భావిస్తారు.

* * *

పల్లెటూళ్లల్లో లేదేమోగాని పట్టణాల్లో ఎగిలాకులు యేరుకుతినే దురాచారం కొందరిలో వుంది. కాని, ఇది దురాచారమని ఖండించి ప్రయోజనం ఏమిటి? కడుపుకాలినవారికి ఉచ్ఛిష్టాన్నమే పంచభక్ష్యపరమాన్నం. ఇట్టి పుట్టుదరిద్రులు మన గడ్డపై వున్నందుకు మన సంఘమే తలవంచుకోవాలి. వున్నవారు తిన్నంత తిని, వృథాగా పారవేసే ఆహారాన్ని జాగ్రతగా మిగిల్చినట్లయితే రోజుకు 50 లక్షలమంది క్షుధార్తులకు కడుపునిండా అన్నం దొరుకుతుంది. మార్వారీసంఘకార్యకర్తకి 'హరిజన్' లా వ్రాస్తున్నాడు.

* * *

యుద్ధంవల్ల ఇతరదేశాల్లో ఆహార పదార్థాల సరఫరా సంకుచిత పరపబడ్డది. మన దేశంలో ఇంకా అంతటి కఠిన నిబంధనలేవీ అమలు జరపబడటంలేదు. అటువంటి పరిస్థితి వచ్చినా రాకున్నా ఆహారపదార్థాలు వృథాకాకుండా చూడవలసిన ఆవుసరాన్ని ప్రతి పౌరుడూ గ్రహించితీరాలి. ప్రజల కీవిషయమై సులభంగా బోధించేందుకు కరపత్రాలు వగైరా తయారు చేయించవలసిందని గాంధిమహాత్ముడు సూచిస్తున్నాడు. సహకార సంస్థలూ, ఇతర ప్రజాసంఘాలవారు, దరూ ఈ వుద్యమానికి తోడ్పడవచ్చు. చిన్న చిన్న సినిమాచిత్రాల ద్వారా కూడా ప్రచారాన్ని చక్కగా కొనసాగించవచ్చు.

* * *

నూరేండ్లు మనగలిగితే మానవుడికి సంపూర్ణాయుర్దాయం కింద లెక్క. అంచేతనే పెద్దలు 'శతమానం భవతి' అని దీవిస్తారు. కాని, మార్కండేయ ఆయుర్దాయం కలవాళ్లు కొందరుంటారు. వీరిపట్ల ఈ సామాన్య సూత్రం వర్తించదు. వారి మనుగడయొక్క రహస్యమేమో ఎవ్వరూ చెప్పలేరు. నూరేండ్లకు పైబడి బ్రతికినవాడు జీవితాన్ని ఆనందించ గలుగుతాడా? వృద్ధాప్యంలో పడ్డతరవాత, జవసత్వాలు జీర్ణించిపోయిం తరవాత జీవితం సుఖవంతంగా వుంటుందా? ఈ విషయమై అభిప్రాయ భేదాలుండటానికి అవకాశం వున్నది.

* * *

ఆహమదాబాదులో 135 యేండ్లు బ్రతికిన ఒక ముస్లిం వృద్ధుడు నిన్ననే హృదయచలనం ఆగిపోవటం వల్ల మరణించాడట. సిపాయిల తిరుగుబాటునాటికి ఇతడికియాభై యేండ్లుండేవట. మనీడు పరం డాపై కూర్చొని నాటి సిపాయీతిరుగుబాటు వృత్తాంతం యావత్తూ వినిమా చిత్రంలో లాగా శ్రోతలకు వినిపిస్తూండేవాడట. ఇతనికి నాలుగే వారసులే స్వయా లేనందున ఇతనిపద్ద వుండే 8 మొగలాణీలను పోలీసువారు తమ వశం చేసుకున్నారట. 100 వత్సరాలక్రితం జరిగిన వ్యవహారాలను జ్ఞాపకం పెట్టుకొని యితరులకు చెప్పగలగటం కులాసా కావచ్చు. కాని, మిశ్రమమైన ఈప్రపంచంతోటి సాహచర్యం మరీ అంత మితిమీరినప్పటికీ జీవితం చెడటం గానూ, కష్టసంధితితంగానూతోచనూవచ్చు.

గ్లస్టరు ప్రభువు

రాజుగారి సోదరుడు ఇండియాకు విచ్చేయుట

రాజుగారి తరఫున భారతీయుల నభినందించుటకు వచ్చిరి

ఢిల్లీ, జూన్ 10:—

మన జార్జిరాజుగారి తమ్ముడగు గ్లస్టరు ప్రభువుగారు ఇండియాకు విచ్చేసిరి. తెల్లటి సెలటు జనరలు హిజ్ రాయల్ హైనెస్ డ్యూకు ఆఫ్ గ్లస్టరు ప్రభువుగారు నేడు కరాచీలోదిగిరి. కరాచీలో వారు దిగినప్పుడు సింధురాష్ట్ర గవర్నరున్నూ, వైస్రాయి తరఫున వైస్రాయియొక్క సైనిక కార్యదర్శియున్నూ, ఇండియా పర్వసేనాని తరఫున డిప్యూటి సర్వసేనానియగు జనరలు సర్ ఆలన్ హార్ట్లీగారును, విమానసేనాధిపతియగు సర్ రిచర్డు పీర్సీగారును, భారతీయ నౌకాదళ నాయక నావ అధికారియగు వైను అడ్మిరలు ఫిట్జు హెర్బర్టుగారును, ఇండియాలోని అమెరికను సేనల సేనాధిపతి తరఫున బ్రిగేడీరు జనరలు ఇ. యల్. నైజెమగారున్నూ, సింధు జిల్లాలోని కమాండింగు జనరలు ఆఫీసర్ అగు మేజరు జనరలు యల్. జి. హిందాగారును గ్లస్టరు ప్రభువుకు స్వాగత మొసంగిరి.

రాజుగారు స్వయముగా ఇండియాకుతమ తరఫున దమ సోదరుని పంపిరి. రాజుగారు స్వయంగా భారతీయ సంస్థానాధిపతులకు భారతదేశప్రజలను, భారతీయ సైన్యములను, భారత దేశములోనికేతరులైనా అభినందించుటకు అవకాశములభించినందున రాజుగారు తమ తరఫున తమసోదరుని ఇండియాకు పంపిరి. గ్లస్టరు ప్రభువుగారు కెయిరోనుండి కరాచీకి విమానంమీద వచ్చిరి. అచట మధ్యప్రాచ్యములోని సైనిక వ్యూహముల నన్నింటిని పరిశీలించుటకుపర్యటనముచేసి ఇండియాకువచ్చిరి. ఇండియాలో భారతీయ సైన్యములను ఆంగ్లేయ సైన్యములను,ఫీల్డులోనున్నవి చూడదలచియున్నారు. వారు ఉత్తర ఆఫ్రికాలోనికి లిబియా ఎడారిలో పోరాడుచుండిన భారతీయసేనలను చూచిరి. ఆయన ఆసేనలను సందర్శించినతోడనే ఆ యుద్ధరంగమునకు పంపబడెను. ఆ భారతీయ సేనలు పనుకటివలెనే చాలా ధైర్యసాహసములతో పోరాడెను. సైప్రెసులోను, ఇరాకులోను, ఇరానులోను ఉన్నటువంటి భారతీయ సేనలను కూడా సందర్శించిరి. భారతీయ సైనికుల నిప్పుడు భారతదేశములోనే గ్లస్టరు ప్రభువుగారు సందర్శించెదరు. రాయలు ఇండియను విమానదళమును చూచెదరు.

గ్లస్టర్ ప్రభువుగారు ఏ ఆంగ్ల పటాలములకు సేనాధిపతిగా బిరుదు వహించియున్నారో అట్టి గ్లస్టర్ హైదపటాలమున్ను, గోర్డను హైలెండర్ పటాలమున్ను, దూరప్రాచ్యములో జరిగిన యుద్ధములందు చాలా ధైర్యసాహసముల కనబరచెను.

గ్లస్టర్ ప్రభువుగారు కేవలము సైనికసన్నాహములను మాత్రమే చూచుటకు రాలేదు. పౌరరక్షణార్థము చేయబడుచున్న బందోబస్తులను కూడా పరిశీలించెదరు విమానదాడిరక్షణయేర్పాటులను, పౌరరక్షణదళములను పరిశీలించెదరు.

రాజుసందేశము

న్యూఢిల్లీ, జూను 11:—

గ్లస్టరు ప్రభువు లేవు భారతదేశమునకు రాజుగారు పంపినసందేశమును బ్రాడ్‌కాస్టు చేసెదరు.

మాల్టాపై విమానదాడి

మాల్టా, జూన్ 10:—

మాల్టాపైన శత్రువిమానములు కొలదిగా బాంబులు పడవేసెనుగాని నష్టము చాలా తక్కువ. ఒక శత్రు విమానముకూలెను. ఇంతవరకు మాల్టాపైన 2537 మార్లు విమానదాడులు జరిగినవి.

గాంధి-అజదు-నెహ్రూ సంభాషణలు

మహాత్ముని సూతనోద్యమచర్చ

కాంగ్రెసుకార్యసంఘ సమావేశం తేదీ నిర్ణయం కాలేదు

వార్ధా, జూన్ 10:—

నేడు వుదయమున వార్ధాలో మహాత్మ గాంధి, మౌలానా అజదు, పండిత నెహ్రూగార్లు ముగ్గురూ కలసి రెండుగంటలసేపు సంభాషించారు. అటుతరువాత మౌలానా గారు విలేఖరులతో యీలాగు చెప్పారు.

"మేము ముగ్గురము నేడు ఉదయమున యుద్ధమూ, ఇండియాలో రాజకీయ స్థితి, మహాత్ముని క్రొత్త వుద్యమము మొదలైన వాటిని గురించి మాట్లాడాము. మా సంభాషణ లింకా పూర్తికాలేదు. భారత కాంగ్రెసు కార్యసంఘసభ యే తేదీని జరిగేదీ యింకా నిర్ధారణ కాలేదు."

నాలుగైదు రోజులవరకు సంభాషణలు జరుగుతాయి

మరికొన్ని వివరములు

వార్ధా, జూన్ 10:—

వార్ధాలో స్వర్గీయ నేటు జమునాలాల్ బజాజుగారి బంగాళాలో నేడ మధ్యాహ్నము సరిగా 3½ గంటలకు మహాత్మ గాంధి, మౌలానా అజదు, పండిత నెహ్రూగార్ల సంభాషణలు ప్రారంభమయినాయి. దారిలో మోటారుకారు ఇంజను చెడిపోయినందున తీవ్రమైన ఎండలో గాంధిమహాత్ముడు కొంతదూరము నడవవలసి వచ్చింది. అందువల్ల మహాత్ముడు చేళసు రాబాలకపోయినాడు.

2½ గంటలసేపు అనగా సాయంకాలము 6 గంటలవరకు సంభాషణలు జరిగాయి. రేపు వుదయమున నేనాగ్రామములో సంభాషణలు జరుగుతాయి.

"మరి మూడునాలుగు రోజులవరకు ఈలాగు సంభాషణలు జరుగుతూనే వుంటాయి ఉదయమున రెండుగంటలసేపు సంభాషణలు జరుగుతాయి. అవసరమనితోచినే సాయంకాలమున కూడా మేము సంభాషిస్తాము. వారు ఆరోగ్యము సరిగాలేనందున యీలాగు యేర్పరచవలసివచ్చింది" అని మౌలానా అజదుగారు మావిలేఖరితో చెప్పారు.

(యు. ప్రె.)

స్థానిక వార్తలు

వెరటిలో వ్యవసాయం

పెరటులలో వ్యవసాయం చేసుకొనుటకు 2½ సెంట్లవరకు ప్రభుత్వము పన్ను వసూలు చేయరు. ఇంకా కొంచెము హెచ్చు భూమిలో వ్యవసాయం చేసినా అందు ఆహార ధాన్యాలు గాని, కాయకూరలుకాని యిమాత్రమే వేసుకోవాలి.

యూనివర్సిటీ ఆఫీసు

ప్రస్తుతము కోయంబత్తూరునందున్న మద్రాసు యూనివర్సిటీ ఆఫీసు ఏవోముఖ్యమైన రికార్డులుతప్ప మిగిలిన ఆఫీసు అంతయు మద్రాసుకు మరల వచ్చుననియు, మద్రాసులో 22 వ తేదీన మామూలు భవనములలో తెరువబడుననియు తెలియుచున్నది.

అయిదు పంచాయతీబోర్డుల రద్దు

ఈ క్రింది పంచాయతీ బోర్డులు రద్దు చేయుచు లోకల్ బోర్డుల ఇన్‌స్పెక్టరు ఉత్తర్వులిచ్చెను:—

కడపజిల్లా (కడపజిల్లా), సత్తెనపల్లి (గుంటూరు) రామ్నాడ్, రామేశ్వరం (రామ్నాడు జిల్లా) నాగలాపురం (చెంగల్పట్టు జిల్లా).

ఆస్పరి (బళ్లారిజిల్లా) పంచాయతీ బోర్డు ప్రెసిడెంటు ఉద్యోగంనుండి తొలగింపబడెను.

పంచాయత్ హెల్త్ఆఫీసర్లు

పంచాయత్ హెల్త్ఆఫీసర్లు ఫ్యాక్టరీలకు అడిషనల్ ఇన్స్పెక్టర్లుగకూడా ప్రభుత్వము వారు నియమించిరి.

పట్నంలో 'బ్లాక్-ఔట్'

నిన్నరాత్రి పట్నంలో 'బ్లాక్-ఔట్' జరిగెను. బండ్లు, కార్లు నడచుచుండెను ఈ 'బ్లాక్-ఔట్' సరిగా జరిగినదో లేదో పరీక్షించుటకు ఒక విమానము పట్నముపై ఎగిరిచూచెను.

ఎడ్యుకేషను రూల్సుకు సవరణలు

మద్రాసు ఎడ్యుకేషను రూల్సు 60 వ రూల్‌కు ఈ క్రింది విధమున మార్పు జేయడమైనదని ప్రభుత్వం వారు ప్రకటించారు.

"సెకండరీ స్కూళ్లలో బోధన మాతృభాషద్వారాగాని స్థానికభాషద్వారాగాని గరపవలెను. ఒకటి మొదలు ఆరవ ఫారం వరకు ఏ పాఠశాలయందుగాని ప్రత్యేక కారణములబట్టి ఆంగ్లమునందు బోధన గరపుటకు డైరక్టరు అనుమతింపవచ్చును.

చూషేను నగరమునకై తీవ్రపోరాటం

(1)

ఫూచో జపాను వశమైనది

కింకీవైపు ఉత్తరముగా జపానుసేనలు పోవుచున్నవి

చుంకింగు, జూను 10:—

చికియాంగు పరగణాలోని చూషేను పట్టణమునకు పడమరగా 26 మైళ్లదూరంలోనున్న చాంగ్షానువైపుకు చూషేనుకు ఉత్తరవైపునఉన్న జపానుసేనలు పోవుచున్నవి. చాంతిషాన వద్ద పోరాటము జరుగుచున్నది.

నాంచంగుకు దక్షిణపువైపున ఫూచో నగరమును పట్టుకొనిన జపానుసేనలు తూర్పుగా కింకీమీదకు పోవుచున్నవి.

చూషేను నగరమును పట్టుకొనుటకై జపానుసేనలు తీవ్రంగా యుద్ధం సాగించుచున్నవి.

చాంగ్షానువైపుకు వచ్చుచున్న జపానుసేనలను చైనాసేనలు ఎదిరించుచున్నవి. జపానువారు ఇంకను క్రొత్తసేనలను ఆచటకు తీసికొని వచ్చుచున్నారు. చాంగ్షానకు తూర్పుగా యుద్ధం జరుగుచున్నది.

కియాంగ్సీ పరగణాలలో ఫూచోను నిన్న సాయంకాలం జపానువారు పట్టుకొనిరి.

ఇప్పుడు ఆ జపానుసేన తూర్పుగా కింకీవైపుగా పోవుచున్నది. ఉత్తరమున టంగ్సీయాంగు వద్దనుండి తూర్పుగా పోవుచున్న జపానుసేనవలెనే దక్షిణమున యీ జపానుసేన కూడా తూర్పుగా పోవుచున్నది.

కింకీకి వాయవ్యదిశను యుద్ధం జరుగుచున్నది.

కియాంగ్సీ పరగణా ముఖ్యపట్టణమైన నాంచంగు నకు పడమరగా, పోరాటం జరుగుచున్నది. నాంచంగుకు ఆగ్నేయదిశనుకూడా జపానుసేనలు పోరాడుచున్నవి. జపానుసేనలలో 800 మంది నష్టమయిరి.

ఇచాంగు సమీపంలోనున్న జపానుసేనలు మాదకూడా చైనాసేనలు తిరుగుదాడి సాగించుచున్నవి. హూపే పరగణాలో, పశ్చిమప్రాంతంలో హాంకోనగరమునకు ఎదగానున్న ముఖ్యమైన రేవు ఇచాంగునగరము టుంగ్సియాంగునకు తూర్పుగా పోవశేనని జపానుసేనలు యత్నించెను కాని చైనాసేనలు అచట వారిని అడ్డగించుచున్నది.

టుంగ్సియాంగును చైనావారు విడిచిపెట్టిరి

ప్రస్తుతం కియాంగ్సీ పరగణాలోను, చికియాంగు పరగణాలోను యుద్ధం తీవ్రంగా ఉంది.

టుంగ్షాంగును చైనాసేనలు విడిచిపెట్టెను. నాంచాంగుకు పడమరగానున్న పూచాన పూ అను ప్రదేశమును చైనాసేనలు తిరిగి పట్టుకొనెను.

చూషెను నగరమింకను చైనాసేనల వశమందే యున్నది.

సూయాయూను పరగణాలో పోరాటం

సూయాయూను పరగణాలో పాహాటోపు దక్షిణంగా క్రొత్తగా పోరాటం ప్రారంభమైనది.

క్వాంగుటంగు పరగణాయందు పరిస్థితి లేమియు మారలేదు.

సింధురాష్ట్రీయ కాంగ్రెసు సంఘసభ

మౌలానా అజదుగారు కరాచీకి రానుండుట

కరాచీ, జూన్ 11:—

ఈవారంలో సింధురాష్ట్రీయ కాంగ్రెసు సంఘసభ రెండురోజులు జరిగింది. హర్తాలు దురాగతములు, హర్తాలనురించి గాంధిమహాత్ముని సూచనలు మొదలైన విషయములను గురించి చర్చ జరిగింది. సింధుదేశములో శాంతిని కాపాడుటకు వారొక స్కీమును సిద్ధపరిచారు.

తాను త్వరలోనే కరాచీకస్తానని మౌలానా అజదుగారు అర్. కె. సిధ్వాగారికి ఉత్తరం వ్రాశారు. మౌలానా అజదుగారు రాగానే పైన తెలుపబడిన విషయములను గురించిన్నీ, అల్లాబక్సు మంత్రివర్గమును గురించిన్నీ, రాష్ట్రీయ కాంగ్రెసు నాయకులు మౌలానా అజదుగారితో కలసి ఆలోచిస్తారు.

ఇంగ్లాండులో శత్రు బాంబులు

లండను, జూన్ 10:—

విమాన మంత్రివర్గమువారు ఇవాళ ఇట్లు ప్రకటించిరి:—

నిన్నరాత్రి కొద్దిశత్రువిమానములు ఈస్టు ఆంగ్లియా కోస్తాలో కొంచెంసేపు తిరిగినవి. అవి వేసిన బాంబులవల్ల కొంతనష్టం కలిగింది, కాని జనహాని కలిగినవార్త రాలేదు.

బీర్‌హాకీము

అత్యుగ్రమగుదాడి పాలగుట

బ్రిటిషు స్వతంత్ర ఫ్రెంచిసేనల నిరోధము

కెయిరో, జూన్ 10:—

బీరుహాకీమువైన నిన్న శత్రువు జరిపినంత ఉగ్రమగు దాడి ఇదివరకెన్నడును జరుగలేదు. బ్రిటిషుసేన జర్మనుసేనయొక్క ఒక కొనవై తిరుగుదాడి గావింపగా స్వతంత్ర ఫ్రెంచిసేన కొంచెము ఉత్తరమునకు పోయి అచ్చట తిరుగుదాడి గావించెను. తత్ఫలితముగా శత్రువు వెనుకకు తగ్గవలసివచ్చెను.

బ్రిటిషుప్రకటనలో ఇట్లు కలదు:-"నిన్న బీర్‌హాకీముపై జర్మను ఇటాలియనుసేనలు గావించిన ఉగ్రమైనదాడిని స్వతంత్రఫ్రెంచి సైన్యము బ్రిటిషుటాంకుదళముల సాయుధశకటదళముల సహాయముతో మరలించెను."

బీర్‌హాకీముప్రదేశములో ఇంతవరకు ఇంత తీవ్రమగు యుద్ధము జరిగియుండలేదని రాయిటరు ప్రత్యేకవిలేఖరి వ్రాయుచున్నాడు. ఆకాశమంతయు జర్మనుస్టూకాడైవుబాంబరు విమానములతో నిండిపోయెను. జర్మనుటాంకులు లెక్కకు మిక్కిలిగా ఇచ్చటికి నడిపింపబడెను. గొప్ప జర్మనుకాల్బలములు కూడా ఈయుద్ధములో పాల్గొనెను. కొంతసేపు యుద్ధము జరిగిన తర్వాత బ్రిటిషువారు సహాయమునకు వచ్చిరి. వారి సహాయముతో సాయంత్రమగు సరికి స్వతంత్ర ఫ్రెంచిసైన్యము ఉత్తరముగా పోయి తిరుగుదాడి గావించి శత్రువును త్రోలివేసెను. ఈ విధముగా బీర్‌హాకీమును పట్టుకొనుటకు శత్రువు జరిపిన బ్రహ్మాండమగు ప్రయత్నము నిరుపయోగమైనది. మునకు బీర్ హాకీం చుట్టుప్రక్కలనున్న అనేక రక్షణస్థానములను వదలిపెట్టి శత్రువు వారిపోవలసి వచ్చెను. బీర్‌హాకీములోని స్వతంత్రఫ్రెంచిసైన్యమును అణచివేయుటకు జర్మనులు అవలంబించిన ఉపాయము లనేకము. సూటిగా దిగి బాంబులువేయు డైవుబాంబరు విమానములనుపంపి బాంబులు కురిపించిరి. విధివిరామము లేకుండ ఫిరంగి సుండ్లను ప్రయోగించిరి. తెరలు తెరలుగా ఇటాలియను సేనను పంపిరి. కాని ఏమిచేసను స్వతంత్ర ఫ్రెంచి సైన్యము చికలత చెందలేదు.

బ్రిటిషు తంత్రము

నిన్న జరిగిన అపూర్వమగు పోరాటములో బ్రిటిషువారు శత్రుసేనయొక్క పార్శ్వభాగము పై అటకాయించిరి. స్వతంత్ర ఫ్రెంచి సైన్యము ఉత్తరముగాపోయి రెండవపార్శ్వము అటకాయించగా ఈ రెండుదాడులకు శత్రువు నలిగిపోవక శత్రువు వెనుకకు మరలిపోయెను.

బీర్‌హాకీముకు సప్లయిలు వచ్చుచున్నవి

బీర్ హాకీములోని బ్రిటిషు సేనలకు తూర్పునుండి సప్లయిలు లారీలపైన అనివార్యముగా వచ్చిచేరుచున్నవి. గమ్యస్థానము చేరునరకు ఈ లారీలకు మంచి సైనికబలము రక్షణగా వచ్చుచున్నది. ఈ లారీలను నడుపువారును వాటికి రక్షణగా నున్నవారును గూడ గొప్ప అనుభవశాలులు.

సైట్సుబిడ్జి రంగము

సైట్సుబిడ్జి ప్రాంతములో యుద్ధము తాత్కాలికముగా ఆగియున్నది. ఉభయపక్షములవారును విశ్రాంతి తీసికొనుచున్నారు.

వైశాచికరంగం

బీర్‌హాకీమునకును, సైట్సుబిడ్జిని మధ్యకొంచెము పశ్చిమముగానున్న వైశాచికరంగమును చూట ఉభయసేనలును దూరమునుండి పిరంగిగుండ్లు ప్రయోగించుకొనుచున్నట్లు బ్రిటిషు ప్రకటన తెలుపుచున్నది.

శత్రుసప్లయి మార్గమువై దాడులు

పడమటినుండి వచ్చు శత్రుసప్లయి మార్గముపై బ్రిటిషు సైనికదళములు మాటిమాటికి దాడి పడుచున్నట్లు ఆ ప్రకటనలో కలదు.

డీగాలీగారి అభినందనము

బీర్‌హాకీము రక్షకులను స్వతంత్ర ఫ్రెంచి సైనికులకు నాయకులగు కోనిగారి నభినందించుచు స్వతంత్ర ఫ్రెంచిసత్ నాయకులగు డీగాలీగారు లండనునుండి తంతి పంపిరి.

స్మాలుకాజెసు కోర్టు

పేపరు సెలవుల అనంతరం స్మాల్‌కాజెస్ కోర్టు బోగ్‌రోడ్డు నెం. 4, నెం 30, కృష్ణారావునాయుడు వీధి నెం 12, నెం 13 లో త్యాగరాయ నగరంలో జూన్ 15 వ తేదీన తెరువబడును.

ఆంధ్రదేశ వార్తలు

తెనాలి

జూన్ 9:—తెనాలి అర్బన్ బ్యాంకు సాధారణసభ్యుల సమావేశము కన్యకాపరమేశ్వరి సత్రంలో శ్రీ కొమ్మూరు కాశీవిశ్వనాథంశ్రేష్ఠి గారి అధ్యక్షతను జరిగి సదరు బ్యాంకునకుగాను అధ్యక్షులవారు కొనిన భవనమును మంజూరుచేయుచు తీర్మానించిరి. (స్వ. వి)

తాడేపల్లిగూడెం

జూన్ 9:-బర్మానుండివచ్చిన ఒకరక్షోర్థుడిచటి రైలుస్టేషనులో నిన్నటిరాత్రి నేదో వ్యాధిపీడితుడై పడియున్నాడు.

రాజకీయబందీల తక్షణ విడుదలకు మద్రాసు గవర్నరుకు మహాజరు పంపుతూ మన్నె రంగయ్యగారు, రాజకీయబందీ ఫాసిస్టు ప్రతిఘాతకతను వివరించిరి.

నేను ఉదయం మైలుక్రింద చేబోలు వద్ద ప్రమాదవశమున ఒకమనిషిపడి చనిపోయెను. శుక్రవారం నాడిచట మైలుక్రింద ఒకడు ఆత్మహత్య చేసుకున్నాడు (స్వ.వి.)

నెల్లూరు

జూన్ 9:—ఈనెల 7 తేది సాయంకాలము నెల్లూరుజిల్లా కాళయికాగొల్లు గ్రామమున కోవూరుతాలూకా జాతీయయువజన్ముఖ ప్రతిష్ఠాపనము కావలి డిప్యూటీ కలెక్టరు శ్రీ బి. మాధవరావునాయుడు గారి అధ్యక్షతను జరిగినది. (స్వ. వి)

చీరాల

చీరాల, జూన్ 8:—

గుంటూరు డివిజనల్ పోస్టల్ సూపరింటెండెంటు శ్రీ యుత ఏ. స్వామినాథన్ ఎం. ఏ. గారిని తిరువాన్కూరుకు బదిలీ చేసినందున వారి గౌరవార్థమై చీరాల పత్రికారినయితల సంఘమువారు నిన్న సాయంకాలము స్థానిక గోపాలకృష్ణ టాకీస్ హోటలులో గొప్ప తేనీటివిందును గావించిరి. అనంతరం బాపట్ల ఇన్‌కంటాక్సు ఆఫీసరు శ్రీయుత గెద్దాడ అప్పారావునాయుడు బి.ఎ. బి ఎల్ గారి అధ్యక్షతను బహిరంగసభ చేసి స్వామినాథన్ గారికి పిడోర్కులుపత్రమును ఆంగ్లములో వ్రాసి సమర్పించిరి. అందు వారిసేవను ప్రశంసించుచు పత్రికలకు వాటి విలేఖరులకు కావలసిన సౌకర్యములన్నియు చేయించవలెనని స్వామినాథన్ గారిని కోరిరి. (స్వ. వి.)

ఆకసము

ఆక్రమించి

గెల్వాండుడు!

గవర్నరు

యుద్ధనిధికి

చందా నొసంగి

విమానములను

అధికముగా

చేర్పించుడు!



శ్రద్ధవహించుము...

అనారోగ్యమును కలుగజేయు చెడు పదార్థములనుండి నీ శరీరమును శుభ్రముగా నుంచుము.

బాధాకరమగు దగ్గుకు కారణమై, కంఠనాళములను శ్వాసకోశములను నొప్పిచేయు అంటువ్యాధుల నుండి రక్షించుకొనుము.

సమస్తవిధములయిన దగ్గులకు గ్లైకోడిన్ టెర్పసాకాను వాడుము. ఇది వ్యాధిగల తావులందు అమోఘముగా పనిచేయును. ఇందలి, ఉపశమించి నయము చేయగల ఔషధ రాజములు వెంటనే గుణమునిచ్చి, దగ్గును పూర్తిగా నిర్మూలించును. ఎల్లప్పుడు ఒక సీసా యింటియందుండుడు.

Alembic

గ్లైకోడిన్ టెర్ప్-వసాక

దగ్గును ఉపశమించి నిర్మూలించును

అలెంబిక్ కెమికల్ వర్క్స్ కంపెనీ లిమిటెడ్ బరోడా.

(అలెంబిక్ డిస్ట్రిబ్యూటింగ్ యేజన్సీ మద్రాసు)
52, తెలంబులై రోడ్, మేల మెయ్యూరు, చెంగల్పట్టు.

A. L.-132.

ఆంధ్ర పేపరు మిల్లు

నేటిదుస్థితి: ప్రభుత్వకర్తవ్యం

శ్రీ టి. వెంకాజిగారి విజ్ఞప్తి

రాజమహేంద్రవరం పేపరుమిల్లు కెమికలు ఇంజనీయరు టి. వెంకాజిగారి క్రిందివిధముగా వ్రాయుచున్నారు:—

కాగితము తక్కువగా నుపయోగింపవలసినదని మద్రాసు ప్రభుత్వమువారు ప్రకటనగావించిరి. కాగితపు కరవిప్పుడు చాల యెక్కువగా నుండుటచేత దాని ఉపయోగమును తగ్గించుటకు ప్రభుత్వమువారు ప్రయత్నించుచున్నారు. కాగితములేనిది పనులనాయంత్రము స్తంభించుచు; వార్తలు, విజ్ఞానము దేశములో వ్యాపించుట కవకాశముండదు. కాగితము ఖర్చు తగ్గించుటకై అనేకసభలు జరుపుచున్నారు. ఈప్రయత్నములు ప్రశంసనీయములే. కాని, కాగితము ఉత్పత్తివిషయము ప్రభుత్వమువారాలోచింపకుండుట శోచనీయము. ఇంతవరకు కాగితము ఉత్పత్తి హెచ్చించుట కెట్టి ప్రయత్నములు జరిగినట్లు కనబడదు.

రాష్ట్రానికంతా ఒకఫేక్టరీ

రాజమహేంద్రవరమునందలి ఆంధ్రా పేపర్ మిల్సు తప్ప కాగితము నుత్పత్తిచేయు ఫాక్టరీ మదరాసు రాజధానిలో మరెక్కడా లేదు. 1940 సం॥ లగాయతు ఈ ఫాక్టరీ నామమాత్రముగా నిలిచియున్నది. దీనిలో పెట్టుబడి పెట్టిన ధనము 40 లక్షలు. రాజమహేంద్రవరము పేపర్ మిల్సు స్థాపించిన తరువాత తిరువాన్కూరు, మైసూరు, హైదరాబాదు, ఒరిస్సా, బీహారు, బొంబాయి రాష్ట్రములలో కాగితపుమిల్లులు యేర్పడెను. వీనిలో చక్కగా పనిచేసి చాల లాభములు పొందుచున్నవి.

ప్రస్తుతస్థితి

రాజమహేంద్రవరమునందలి మిల్లులను చాలమంది ప్రవీణులు తనిఖీచేసి, చాల లాభదాయకమైనవని తెలిపిరి. ఇటీవల కెనరా పల్పు అండ్ పేపర్ మిల్సు కంపెనీవారు దీనిని కవులుకు తీసుకొని జయప్రదముగా నడిపియుండిరి. ఐదను, టన్నులకొలది కాగితమును తయారుచేసి, విశేష లాభములు పొందదగిన ఈ సమయమున నిది పనిచేయకున్నది. మిల్లు జయప్రదముగా పనిచేయుటకు కావలసిన అవకాశము లన్నియు నున్నను పరిపాలనము సరిగా లేకపోవుటవలనను కోర్టులలో దావాలవలనను ఈ మిల్లులు పని ప్రారంభింపనీలుకలేదన్నది. మిల్లులను పరిపాలించునారు 20 సంవత్సరములలో 6 సార్లు మారిరి. మిల్లులలో నొక్కటన్నుల కాగితముగూడ తయారుకాలేదు. మిల్లులను పరిపాలించువారి అసమర్థత యిందువలన స్పష్టమగుచున్నది. ఇది యెంతయు నవమానకరము. మిల్లు సిద్ధముగా నున్నది. వెదురునుండి 10 టన్నుల కాగితము, గుజ్జు తయారగుటకు కావలసిన యంత్రపరికరము లిందు కలవు. తగినవారు పూనుకొనుచో చేసే పని ప్రారంభమగు నవకాశములు కలవు. ఈకంపెనీ పరిపాలకులు ఎప్పుడును కోర్టులలో తగాదాపడుచున్నారు. ఈవ్యాధి మొండివ్యాధియగుటచే తగినవైద్యము అవసరము. ఈరోగములను కుదిర్చి, మిల్లులను మరల ప్రారంభింపగలవారు ప్రభుత్వమువారు మాత్రమే.

ఇండియాప్రభుత్వ కర్తవ్యము

మిల్లుపరిపాలకులను మేనేజింగు ఏజన్సీనుండి తొలగించిరి. కానితాము పెట్టుబడిపెట్టిన ధనమునకు కావలెనని వారుకోరిరి. ఈద్రవ్యము చెల్లించువరకు మిల్లులు వాటాదార్లవశము కాజాలవు. ఇండియా ప్రభుత్వమువారు ఆర్థికసహాయము చేసినప్పుడే ఈప్రతిష్టంభనను తొలగగలదు. ఇండియా ప్రభుత్వమువారు కల్పించుకొననిచో యింకా కొన్ని సంవత్సరములవరకు కోర్టులలో వ్యవహారములు తప్పవు. మిల్లులు నడుపుటకు గ్రొత్త పెట్టుబడిదారులు యిష్టపడిరి. కాని తీరప్రదేశములకే కర్ర డిపో అపాయమువలన వారు వెనకదీయగలరు. ప్రభుత్వమువారు స్వయముగా మిల్లులను నడుపుచో ఈ యిబ్బంది తొలగిపోవును.

మిల్లులయందలి యంత్రములు చాలనున్నతమైనవి. కాగితమునకు మనపుదనమిచ్చుకొన్నియంత్రములు యింకా కొన్నివారము పనిలేకుండనున్నచో తుప్పుపట్టిపాడైపోవును. ప్రభుత్వమువారు వెంటనే కల్పించుకొననిచో మిల్లులోని యంత్రములన్నియు తుప్పుపట్టి యెందుకు పనికిరాకుండ పోవును.

పనివారి దుస్థితి

ఇంతియకాదు, కాగితపు పరిశ్రమయందు తర్ఫీదై, ఈ మిల్లులు తిరిగి యెప్పుడు ప్రారంభమగునా యని యెదురుచూచుచున్న పనివారు యింకా కొన్ని వారములలో పని ప్రారంభము కానిచో ఆకలిబాధచే మలమల మాడవలసినవారగుదురు. ఈదుస్థితి తొలగించుటకును, వాటాదార్లకు కొంతలాభము కలిగించుటకును, గోదావరినదిపై వచ్చు వెదురు బాగుగా వినియోగముగుటకును, రాజధానిలో కాగితపు పరిశ్రమ నాశముకాకుండ చేయుటకును ప్రభుత్వమువారు తమకుగల అధికారమంతటితోను ఈవిషయమున కల్పించుకొని మిల్లులను ప్రారంభించు ఏర్పాట్లు చేయవలెను. ఇట్లు చేయనిచో ఈమిల్లులు మరల పనిచేయు నవకాశముండదు. ఇప్పటివలెనే జరుగనిచ్చుచో ఈ రాష్ట్రమునందలి కాగితపు పరిశ్రమ నాశమునకు ప్రభుత్వమువారు బాధ్యులు కావలసివచ్చును. యుద్ధసమయములో కాగితము ముఖ్యపరిశ్రమయని ప్రభుత్వమువారు ప్రకటించియే యున్నారు. ఇప్పటికైనను మించిపోయినదిలేదు. కొన్నివారములలో ఈ మిల్లులను నడుపుటకు ప్రభుత్వమువారు సహాయపడుచో స్థితిగతులు చక్కబడును. ఈ మిల్లులలో రోజుకు 10 టన్నుల కాగితము తయారగును. వాటాదార్లకు సంవత్సరమునకు 14 లక్షల రూపాయలు లాభమువచ్చును. యుద్ధసప్లయి బోర్డువారికి ఈ కాగితము లభింపకుండ, వాటాదార్లకు ఈ లాభములు రాకుండ ప్రభుత్వమువారు చేయుచున్నారు.

* * *

పుట్టు పూర్వోత్తరాలు

రాజమహేంద్రవరం ఆంధ్ర పేపరుమిల్సు పుట్టుపూర్వోత్తరాలు, అభివృద్ధి, ప్రస్తుతి ఈ క్రింద వివరించుచున్నారు:—

మొదటి ఘట్టం:

1920-24:-కర్నాటిక్ పేపరుమిల్లుస్థాపన: 16 లక్షల పెట్టుబడి. రోజుకు 4 టన్నులు 10 టన్నుల వెదురుగుజ్జు తయారు. పరిపాలకుడు రా. బ. వి. ఆళ్వారుశెట్టి, మద్రాసు.

రెండవ ఘట్టం:

1924-29:-డబ్బులేక ఉత్పత్తి ఆగిపోవుట. ప్రభుత్వం ఆదులక్షల రూపాయలు సహాయద్రవ్యమిచ్చుట. పాతపాలకవర్గమే జాయింటు మేనేజింగ్ డైరక్టరుతో పనిచేయుట.

తృతీయఘట్టం:

1929-30:-కర్నాటికుపేపరుమిల్సు లిక్విడేషను ప్రభుత్వబుణమునుతీర్చుట. ఆంధ్ర పేపరుమిల్లుస్థాపన. పాత షేర్‌హోల్డర్లు పాలకవర్గము మెస్సర్సు మోతేపై డా అండ్ కో.

నాల్గవ ఘట్టం

1930-32:- యంత్ర పరికరాల్లో కొలదిగా నూర్పులు. కొద్ది ఎత్తుపై అప్పుడప్పుడు ఉత్పత్తి డబ్బు, చిక్కులు ఈ దఫా మూడులక్షల మరల పెట్టుబడి.

అయిదవ ఘట్టం:

1932-33:-మేనేజిమెంటు చెప్పిన డబ్బు పెట్టకపోవుట మేనేజింగ్ ఏజెంట్ల తొలగింపు గ్రొత్తి పెట్టుబడిదార్ల అన్వేషణ.

ఆరవ ఘట్టం:

1934-35:- మెసర్సు బి. సి. లిమిటెడ్ మదరాసు వారు మేనేజింగ్ ఏజెంట్లుగనష్టపోయిన డబ్బు పూర్తులేకపోవుటవల్ల విరమించుట.

సప్తమ ఘట్టం

1935-38:-దయారాం అండ్ సన్సుకలకత్తా వారు 15 ఏండ్లకాలమని మేనేజ్ మెంటుగ తీసుకొనబడుట. 6 లక్షలు డిబెంచర్లపై బుణములు తీయుట. ఫాక్టరీని 10 టన్నుల పేపరు, 'పల్పు'నకు హెచ్చించుట. పవర్ హౌస్‌ను ఆధునికమొనర్చుట. హెచ్చించిన ద్రవ్యం 15 లక్షలు. 1938 జూన్‌లో తిరిగి పని ప్రారంభం. డిసెంబరులో హఠాత్తుగ ఆపుట.

అష్టమఘట్టం:

1939-41:-దయారాం అండ్ సన్సుతో భాగస్వాములకు డిబెంచరు ట్రస్టీలకు కంపెనీ వప్పజెప్పబడుట—వారు బొంబాయి కెనడా పేపరుమిల్సునకు కొలంకిచ్చుట. రెంటల్ క్రింద రూ. 4 000 (నూనమునకు) లాభముగ కంపెనీని నడపుట. మిల్లును రూ. 14 లక్షలు కొందమను ఆశ. షేర్‌హోల్డర్ల నిరాకరణ కంపెనీ వదలవలసి ఉండుట. ఒప్పుకొనకపోవుట సివిల్, క్రిమినల్ లిటిగేషను.

నవమఘట్టం:

1942:- దయారాం సన్సు పరిపాలనకు షేర్‌హోల్డర్లు ఆక్షేపణ మేనేజింగ్ ఏజెంట్ల తొలగించుచు తీర్మానము. ప్రస్తుత ప్రతిష్టంభన.

మదరాసు రేడియో

శుక్రవారం, జూను 12

కార్యక్రమ వివరములు

(211; 41.27; 60-98 మీటర్లు.)

వార్తలు

ఆరవంలో వార్తలు. ఉద. 7.20 గం. మధ్యా. 2-0 గం. సాయం. 6-35 గం. రాత్రి. 8-25 గం. తెలుగులో వార్తలు. ఉద. 7-30 గం. మధ్యా. 2-5 గం. సాయం. 6-25 గం. రాత్రి. 8-20 గం. ఆంగ్లమున వార్తలు. ఉద. 8-0 గం, మధ్యా. 1-30 గం సాయం. 6-0 గం. రాత్రి. 9-20 గం. వాణిజ్యవార్తలు. 6-15 గం. స్థానికవార్తలు. 9-15 గం. బి. బి. సి. కార్యక్రమం. 9-30 గం. నుండి 10-0 గం. వరకు. మళయాళం వార్తలు సాయం. 5-45 గం. కన్నడమున వార్తలు. సాయం. 5-52 గం.

సంగీతం

కే. దక్షిణామూర్తి ఊదువర్ (గాత్రం) మధ్యా. 2-30 గం., సాయం. 4 0 గం; రాజం బాలసుబ్రహ్మణ్యం (వీణ, గాత్రం) సాయం. 5-0 గం. రాత్రి. 7-15 గం. ఏ. ఐ. ఆర్. భజనగోష్ఠి. సాయం. 5-45 గం. జంత్రసమ్మేళనం. సాయం. 6-45 గం. పి కే. వెంకట్రామయ్యరు రాత్రి. 7-45 గం. 9-30 గం. తుపాను (తెలుగునాటకం.) రాత్రి. 8-45 గం. ఆదనపు దక్షిణఇండియా ప్రసారంలో. రాత్రి. 8-45 గం. 25-45 మీటర్లమీద కంచి కుమారి చింతాదీక్షితుల తెలుగునాటకం. ఏ. ఐ. ఆర్. విద్యాంసుడు (క్లారియనెట్) రాత్రి. 9-0 గం.

ప్రసంగాలు

స్త్రీలకై ప్రసారం (తెలుగు) మధ్యా. 1-0 గం. బడులుదాడి. సాయం. 6-10 గం. తమిళమున ప్రపంచవార్తల విమర్శ. సాయం. 7-0 గం. ప్రపంచవిషయాలు, బి. బి. సి. ప్రసారం. రాత్రి 8 30 గం. గ్రామీయులకై ప్రసారం. (తెలుగు) సాయం. 6-35 గం

గ్రామఫోను రికార్డులు

ఉద. 7-0 గం; 7-40 గం; 8-10 గం. మధ్యా. 1-35 గం, 2-10 గం. సాయం. 4-30 గం, 6-20 గం.

బొంబాయి ప్రత్తిధరలు

బొంబాయి, జూన్ 10:—

బొంబాయి ప్రత్తిమార్కెటులో ముగింపువేళ సరధరలీ క్రిందివిధముగా ఉన్నవి:—

		రూ. అ. పై
బ్రోచ్	(జూలై-ఆగస్టు)	188-12-0
ఉమ్రా	(జూలై)	163-8-0
బెంగాల్	(జూలై)	159-8-0
బ్రోచ్ అత్యధికధర	(జూలై-ఆగస్టు)	193-4-0
,, అత్యల్పధర	(జూలై-ఆగస్టు)	188-0-0

దూదిధర వ్యాపారం మాంద్యంవల్ల తక్కువగానుండి తరువాతకూడా మరింత తగ్గి మందంగా ముగిసెను.

ప్రభుత్వమువారుస్వాధీనపఱచుకొని నడుపవలెను

తూర్పుగోదావరి జిల్లాబోర్డు తీర్మానములు

(స్వకీయవిలేఖరి)

కాకినాడ, జూన్ 9:—

శ్రీ మల్లిపూడి పళ్ళంరాజు ఎం. ఎల్. ఏ, గారి ఆధ్యక్షతక్రింద యీరోజు ఉదయం తూర్పుగోదావరి జిల్లాబోర్డు చదువేళములో కాగితం కరువుగానున్న యీరోజులలో ఏమీపనిచేయక నిరుపయోగముగా నున్న ఆంధ్రపేపరుమిల్సు (రాజమండ్రి) ప్రభుత్వంవారు స్వాధీనం చేసికొని మిల్లు పని చేయునట్లు చేయవలసిన దని ప్రభుత్వంవారికోరుచు ఏకగ్రీవంగా తీర్మానం గావింపబడెను.

బోర్డుమెంబరు శ్రీ పోతుల వీరాస్వామి గారి ఆకాలమరణమునకు చింతిల్లుచు బోర్డు వారొక సానుభూతితీర్మానము గావించిరి.

ఇరిగేషను అడ్వైజరీబోర్డు తూర్పు డెల్టాకు శ్రీ నరసింహదేవర సత్యనారాయణ, ముల్లంగి వీరరాఘవరెడ్డి, మర్ల ఫణిశాస్త్రి గార్లున్ను, సెంట్రలు డెల్టాబోర్డుకు శ్రీ సయ్యపరాజు సత్యనారాయణరాజు, ఆరుమిల్లి వెంకటరత్నం, వి. వెంకటరామశాస్త్రి గార్లున్ను సభ్యులుగా ఎన్నుకొనబడిరి.

జిల్లాకలెక్టరు సూచించిన ప్రకారము కొన్నిరోడ్లు (మిలిటరీ రహదారులు) మరమ్మతులకున్ను, ఎలక్ట్రుయేషను కొరకు గ్రొత్తరోడ్లకున్ను బోర్డువారు రు 1, 44,100 లు సాంక్షనుచేసిరి. ప్రభుత్వమువారి సామ్యయిచ్చే పద్ధతిని యీపని బోర్డువారు నిర్వహించెదరు. ప్రస్తుత మీఖర్చుకు రైల్వే సెస్సులోనుంచి అప్పుగా సామ్యతీసుకొని బోర్డువారు పనులు జరిపెదరు.

నోటీసు

అవసరపరిస్థితులవల్ల ప్యాసెంజర్ ట్రెయిన్ సర్వీసులు తగ్గించబడిన కారణముచేత ప్రయాణీకులకు యిబ్బంది కలుగుట అనివార్యము. సాధ్యమైనంతవరకు ప్రయాణీకులు సుఖముగా ప్రయాణము చేయుటకుగాను 15-6-1942 నుండి దిగువ తెలిపిన ఇండియన్ రైల్వేస్ కాన్ఫరెన్సు అసోసియేషను కోచింగ్ టారిఫ్ నెం. 13 రూలు 119 కఠినముగా అమలునం దుంచబడును.

"ప్రయాణికుల స్వాధీనమున నుండు సామాను:—ప్రయాణీకులు కూర్చొనుబల్లలక్రింద సులభముగా యిముడునంత సామానుమాత్రమే బండిలో తీసికొనిపోవుటకు అనుమతింపబడును."

ఈ నిబంధన నుల్లంఘించినచో అది కేవలము స్వార్థపరత్వమనియు తోడిప్రయాణీకులకు యిబ్బంది యనియు ప్రతివారు గ్రహింపగలరు.

బ్రేక్ వాన్‌లో వేయవలసిన సామానుల ప్యాకేజీల కన్నిటికి స్పష్టముగా లేబిల్సు అంటించి అడ్రసులు వ్రాసియుంచవలెను. బుకింగుకు సదరు ప్యాకేజీలను తీసికొనిపోవుటకు ముందుగా వాటిమీదయున్న లోగడ పాత లేబిల్సును తీసివేయవలెను.

మీరు ప్రయాణము చేయవలసివచ్చినచో విశేషమయిన బరువువెంబడి తీసికొనిపోక తేలికగా ప్రయాణము చేయుడు.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

పొగాకు కోతవార్లు—(వార్లలో వార్లు)
వాడేంచేస్తున్నాడిక్కడ? ఇంతకు పూర్వం పొగాకుచేలో యిట్లాంటిదెప్పుడూ చూడలేదు!
ఉక్కు ప్రతినిధి: భయపడకుడు. నేను మీకు మీ పంటలకు మంచి స్నేహితుణ్ణి. రోటేటింగ్ సిలిండర్లు, హైడ్రాలిక్ ప్రెస్సులు, మెషిన్ కత్తులు, స్పిన్నింగు చక్రములు మొదలైనవాటికి ఉక్కు లేకుండిన, వారి వుపయోగమేమిటి.
ఇవన్నియు టైరును మార్కెట్టు కనుకూలమైన పొగాకుగా చేయుటకు కావలెను.



TATA AND SCOB

ది టాటా ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ లిమిటెడ్, ది స్టీల్ కార్పొరేషన్ ఆఫ్ బెంగాల్ లిమిటెడ్ వారిచే ప్రకటింపబడినది.

క్షేమప్రదమై

శుభ్రమైన

పరిపూర్ణమగు బిడ్డల ఆహారము

గ్లాక్సో

వేడినీటిలో మాత్రమే ఒక్కక్షణములో చేయవచ్చును.

యుద్ధపు పూర్వధరలే ఉంచబడినవి.

The best technical training is FREE

IN THE SERVICES!

THE ROYAL INDIAN NAVY — THE INDIAN ARMY — THE INDIAN AIR FORCE

Excellent opportunities exist for young men who wish to learn a useful trade.

The training is entirely free, and good wages are paid right from the start. No previous experience is required and many trades are taught, including those of carpenter, fitter, electrician, wireless operator and other specialist trades according to the Service joined.

On enrolment in the Navy, Army or Air Force and on posting to a Service Training Centre for further training, free food, clothing and accommodation are given and various special allowances are also available.

HERE IS YOUR CHANCE TO LEARN AN EXPERT TRADE WHICH WILL EQUIP YOU FOR THE FUTURE.

Don't waste time. The sooner you begin the sooner will you qualify for promotion and advanced pay and allowances.

CALL TODAY AT YOUR NEAREST TECHNICAL RECRUITING OFFICE.

THEY ARE AT THESE FOLLOWING ADDRESSES:—

AHMEDABAD
Lal Darwaza,
Mirzapur Road,
AMBALA CANTT.
31 Alexander Road,
Near Butchery.
BANGALORE
Cornwallis Barracks,
Trinity Road.
BELGAUM
Old Telegraph Office
Bungalow No. 39.
BOMBAY
Esplanade Maidan (North),
Dhobi Talao, Bombay. No. 1.
CALCUTTA
3, May Road, Hastings,
CAMPBELLPORE
COIMBATORE
Trichy Road.
DELHI
No. 1, Lothi n Road,
Kashmere Gate.
JHELUM
Jada Road,
JULLUNDUR CANTT.
No. 1, Cantonment.
KARACHI SADDAR
10/1 Fowler Lines.
LAHORE
30 Davis Road,
LUDHIANA
Sheepshank Road,
LUCKNOW
Eastern Area,
Hazratganj.
MADRAS
Pudupet Lines,
Pudupet, Mount Road P. O.
NARAYANGANJ
Tan Bazar,
NAGPUR
Assembly Rest House.
PATNA
Exhibition Road.
PESHAWAR CANTT.
Jamrud Road.
POONA
Staunton Road,
RAWALPINDI
125, Market Road,
SARGODHA
No. 2, Civil Lines.



THE MARK OF SERVICE

ఇండియా సూపర్ టైరులు

ఎక్కువ మైలేజికి

ఇండియా టైర్ అండ్ రబ్బర్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్.

జన్మదిన బిరుదములు

సర్ రామస్వామిమొదల్యార్కు కే. సి. యస్, ఐ.

చెన్నరాష్ట్రి బిరుదాంకితులు

న్యూఢిల్లీ, జూన్ 11:— రాజుగారి జన్మదినబిరుదములు దిగువ ప్రకటింపబడియున్నవి.

కే. సి. యస్. ఐ.

గౌ॥ ది. బ. సర్ ఏ. రామస్వామిమొదల్యారుగారు ఇండియా ప్రభుత్వ కార్యనిర్వాహక సభ్యుడు.

కే. సి. ఐ. ఇ.

హెచ్. యం. హుడ్ ఐ. సి. యస్. గారు మదరాసు గవర్నరు సలహాదారుడు.

సర్ బిరుదం

ఆర్. యం. స్టాదాముగారు మదరాసు పబ్లిక్ ఇన్‌స్ట్రక్షను డైరెక్టరు, ఆర్. డి. డెనిస్టన్‌గారు మేనేజింగు డైరెక్టరు చెస్టు ఆండ్‌కో, ఏ. జె. హోపెల్‌గారు పోలీసు ఇన్‌స్పెక్టరు జనరలు మదరాసు.

(ఇ. బి.) సి. ఐ. ఇ.

జి. డబ్ల్యూ. ప్రీస్ట్లీగారు రివిన్యూబోర్డు సభ్యుడు.

సి. జి. డబ్ల్యూ. కార్డన్‌గారు యం. యస్. యం. రైల్వే ఏజెంటు.

ఏ. యఫ్. డబ్ల్యూ. డిక్సన్‌గారు కొచ్చిదివాను జే. ఆర్. మూక్ రాబర్టు ఐ. యం. యస్, గారు జనరలు ఆనుపత్రి సూపర్నెంటు.

ఓ. బి. ఇ. (సివిలు డివిజను) హెచ్. డి. లాజామ్‌గారు ఏ. ఆర్. పి. ఆఫీసరు మదరాసు.

లె॥ కర్ణ॥ హెచ్. యఫ్. మర్లాండు గారు కూర్గు.

యం. బి, ఇ. (సివిలు డివిజను) జే. సి. బర్టన్‌గారు, డబ్ల్యూ. ఏ. హ్యూట్‌గారు.

మహామహోపాధ్యాయు

పండితమణి యం. కదిరేశం చెట్టిగారి తమిళమున లెక్చరరు అణ్ణామలై విశ్వవిద్యాలయం (రిటైర్డు).

దివాన్ బహదూరు

రా॥ బ॥ సి. యస్. కృష్ణస్వామిఅయ్యరు జిల్లాజడ్జి రిటైర్డు మదరాసు రా॥ బ॥ యస్ జి. రంగస్వామినాయుడుగారు కోయంబత్తూరు.

రావుబహదూరు

శ్రీ ఆర్. సీతారామయ్యనాయుడుగారు కాకినాడ.

శ్రీ టి. యస్. రాజమయ్యగారు జిల్లా కలెక్టరు కర్నూలు.

శ్రీ ఎన్. యస్. నరసింహాచారియార్ జిల్లాజడ్జి సేలం.

రా॥ సా॥ ఏ. వై. ఆరుళానందస్వామి నాడార్‌గారు తంజావూరు.

రా॥ సా॥ వి. నటేశయ్యరుగారు పోలీసు డిప్యూటీ సూపర్నెంటు మదరాసు.

శ్రీ ఆర్. రాజుజాన్ అయ్యర్‌గారు కన్నివాడి జమీందారు మధురజిల్లా

శ్రీ జే. జోసఫ్‌గారు ఇర్రిగేషను డిప్యూటీ చీఫ్ ఇంజనీరు.

శ్రీ కే. జి. గోపాలపిళ్లగారు బార్ అట్ లా కోయంబత్తూరు.

మేజరు టి. వి. రాజరత్నం పిళ్లగారు రాయపేట ఆనుపత్రి సూపర్నెంటు.

డా॥ టి. శరగోపన్‌గారు గౌరవ వైద్యుడు మదరాసు జనరలు ఆనుపత్రి.

రా॥సా॥సి.సి.యస్. శ్రీనివాసాచారియార్ చరిత్ర శాస్త్రజ్ఞుడుఅణ్ణామలై యూనివర్సిటీ

రా॥సా॥ యస్. ఆర్. కృష్ణమూర్తిగారు ఎగ్జిక్యుటివు ఇంజనీరు.

రా॥ సా॥ జి. సుబ్రహ్మణ్యంగారు వర్తకులు గుంటూరు.

రా॥ సా॥ యస్. శివరాజ్‌గారు అసెంబ్లీ సభ్యుడు, శ్రీ వై. మహాబలేశ్వరప్పగారు వర్తకులు బళ్లారి.

రావుసాహేబు

శ్రీ యల్. యస్. పార్థసారథి అయ్యరుగారు జిల్లాజడ్జి, శ్రీ కే. పేరరాజాగారు బుచ్చంపేట ఎస్టేటు యజమాని శ్రీ కే యస్. నారాయణ అయ్యంగారు రిటైర్డు డిప్యూటీ కలెక్టరు శ్రీ యస్. ఆర్. కృష్ణమూర్తి అయ్యంగారు చెంగల్పట్టుజిల్లా, శ్రీ డి. యస్. రాజారావుగారు రిటైర్డు సబార్డినేటు జడ్జి శ్రీ కే. నారాయణనాయర్‌గారు స్టాన్లిమెడికలు కాలేజి శ్రీ బి. వి. నారాయణస్వామి నాయుడుగారు అణ్ణామలై యూనివర్సిటీ ప్రొఫెసరు.

శ్రీ ఆర్. డి. పాల్‌గారు డిప్యూటీ కలెక్టరు.

శ్రీ డి. ఆర్. పేదముస్తుగారు వేలూరు.

శ్రీ పి. నారాయణరెడ్డిగారు వకీలు కడప.

శ్రీ పి ఆర్. నారాయణస్వామి నాయుడుగారు తిరునల్వేలి జిల్లా.

శ్రీ ఏ కేశవమీనన్‌గారు క్యాలికట్టు.

శ్రీ పి బాయప్పరెడ్డిగారు పల్లికు ప్రాసీక్యూటరు అనంతపూరు.

శ్రీ. యస్. యస్. నరసింహ అయ్యరుగారు జనరలు ఆనుపత్రి.

శ్రీ పి. శేషయ్యగారు కడప మునిసిపలు అధ్యక్షుడు.

శ్రీ బి. మాధవరావు నాయుడుగారు డిప్యూటీ కలెక్టరు.

శ్రీ యం. నరసింగరావు నాయుడుగారు డాక్టరు ఏలూరు.

శ్రీ కే. లక్ష్మీనరసింహం చెట్టిగారు వర్తకులు కంట్రాక్టరు గూడూరు.

శ్రీ సీ. హనుమంతరావుగారు డాక్టరు గుంటూరు.

శ్రీ యం. వి. సుబ్రహ్మణ్యంగారు లెక్చరరు పాలంకోట కాలేజి.

శ్రీ యం. పొన్నయ్యగారు కోయంబత్తూరు.

శ్రీ. సి. పి. మైకేల్‌గారు పోలీసు ఇన్‌స్పెక్టరు.

శ్రీ యం. బాలసుబ్రహ్మణ్యమొదల్యారు సేలం జైయిలుసూపర్నెంటు.

శ్రీ సి. బి. చెంగప్పగారు కూర్గు.

శ్రీ పి. ముత్తుస్వామిరెడ్డిగారు తిరునల్వేలిజిల్లా.

శ్రీ టి. వి. నీలమేఘంపిళ్లగారు ఇంజనీరింగు కంట్రాక్టరు యం. యస్. యం. రయిల్వే,

శ్రీ ఆర్. నాగరాజపిళ్లగారు యస్ ఐ రయిల్వేఏజెంటు ఆఫీసు సూపర్నెంటు.

శ్రీ టి. రామయ్యగారు, అసిస్టెంటు పోస్టుమాస్టరు జనరలు.

రాయసాహేబు

ఇ. ఆర్. ప్రుధోమ్‌గారు, మదరాసు.

యూసఫ్ ఆలీపయ్యద్ సహేబుగారు, పోలీసు అసిస్టెంటు సూపర్నెంటు మదరాసు

జనాబ్ ఏ. కె. బిల్లి సాహేబుగారు, తిరునల్వేలి.

నున్షి అహ్మద్ మరిఫ్ సాహేబుగారు, వర్తకుడు కాకినాడ.

కైజరి హింద్ పతకం

మిస్. ఐ. మేరీ రాబర్ట్సుగారు, మధుర.

కైజరీహింద్ కంచుపతకం

శ్రీ వి. సి. జాన్‌గారు, గుంటూరు ఆంధ్రక్రైస్తవ కళాశాల ప్రిన్సిపాలు.

కైజరిహింద్ వెండిపతకం

మిస్. ఎలిజెబెత్ రామయ్యగారు, ఆదోని.

మిస్. ఏ. యఫ్. నూక్‌బర్టుగారు, తిరుచినాపల్లి.

మిస్. యం. హెచ్. సెల్వన్‌స్మిత్‌గారు, బెంగ్లూరు.

ఇండియా పోలీసు పతకం

శ్రీ యం. గోపాలకృష్ణమీనన్‌గారు, పోలీసు ఇన్‌స్పెక్టరు మదరాసు.

శ్రీ ఏ రామానుజంగారు, పోలీసుసబ్ ఇన్‌స్పెక్టరు మదరాసు.

శ్రీ యస్. జయరామ మొదల్యారుగారు, పోలీసుసబ్ ఇన్‌స్పెక్టరు పుదుక్కోట సంస్థానము.

శ్రీ కే. కేశవమీనన్‌గారు, పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు మదరాసు.

బ్రిటిషు బిరుదాలు

జే. యం. కీన్సుగారికి ప్రభువు హోదా

లండన్, జూన్ 10:— ఒక రిద్దరు తప్ప బ్రిటిషు బిరుదాలు పొందిన వ్యక్తులందరు యుద్ధకార్యములకు చాలావరకు సంబంధించినవారై యున్నారు.

ప్రఖ్యాత ఆర్థిక శాస్త్రజ్ఞుడగు జె.యం. కీన్సుగారి కొక్కరికే ప్రభువు హోదా ఇవ్వబడెను.

తతిమ హోదాలన్ని సైనికులకు, వైమానికులకు, యుద్ధసహాయ యత్నములకు తోడ్పడిన ఉన్నతోద్యోగులకు కొసగబడెను.

జెట్లాండు ప్రభువుకు ఆర్డర్ ఆఫ్ దిగార్టర్ ఒసగబడెను.

విఖ్యాత చిత్రకారుడు ఆగస్టస్ జాన్‌గారికి ఆర్డర్ ఆఫ్ మెరిట్ బిరుదము ఒసగబడెను.

గుంటూరుజిల్లాబోర్డు రద్దు ఉత్తర్వు

చెన్నపురి, జూను 10:— ప్రస్తుతము నిర్మాణమైయున్న తీరున గుంటూరుజిల్లా బోర్డు లా ప్రకారము తన విధులను సరిగా నిర్వర్తించలేదని ప్రభుత్వము తలచినందున గుంటూరుజిల్లాబోర్డును 1942 జూన్ 15 వ తేదీనుంచి రెండుసంవత్సరములు రద్దుచేయుచు ఉత్తర్వులనిచ్చిరి.

విదేశధరలు

లండను వెండి బంగారు

లండను, జూన్ 10

	కడపటి ధర	నేటిధర
వెండి హాజరు	23-1/2	23-1/2
వాయిదా	23-1/2	23-1/2
డౌన్సుబార్ బంగారు పౌ.	8-8-0	8-8-0

లండను స్టాక్ మారకము

లండను, జూన్ 10

	కడపటిధర	నేటిధర
రూపాయిపత్రములు 3½%	పౌ 62/-	62/-
కాన్‌సోల్సు 2½%	82-1/2	82 11/16
నష్టర్షనులోను 3½	107-5/16	107 9/16
యుద్ధపత్రములు 3½	105-1/8	105 5/16
ఫండింగులోన్ 4%	115-1/8	115 1/4
విక్టరీబాండ్లు 4%	114-1/2	114-1/2
చార్టర్డు బ్యా॥ ఐ. ఎ. & సి,	7-1/4	7-1/2
తూర్పరను బ్యాంకు	పౌ 4-1/4	4-1/4
హాంగ్ కాంగ్ ష్యాంగే బ్యాంకు	60/-	61-1/2
నేమనల్ బ్యాంకు ఆఫ్ ఇండియా	29¾	29¾

లండను మారకము

లండను, జూన్ 10:—

తంతెమీద	కడపటిధర	నేటిధర
లండను-న్యూయార్కు	4.02-1/2	4.02-1/
,,	4.08½	4 08½
,, మాడిడ్	40.5	40.[illegible]
,, మాంట్రియల్	4 48/4 47	4.43 4.4[illegible]
,, బరక్	17.8/17.4	17.8/17.4
,, బొంబాయి(కొ)	1/5-31/32	1/5 31/32
,, బొంబాయి (వి)	1/6-1/32	1/6-1/32

న్యూయార్కు దూది

న్యూయార్కు, జూన్ 10:—

	మంగళవారము క్లోజింగు	బుధవారము క్లోజింగు
జూలై	17.99/18.00	18.18/10.18
అక్టోబరు	18 26/18.28	18 38/18 38
డిసంబరు	18 41/18 42	18.52/18 52
జనవరి	18 48/18.48	18.59/18 59
మార్చి	18 59/18 59	18 70/18.70
మే	18.70/18 70	18.80/18 80
మధ్యరకము హాజరు	19 56	19 66

July (Highest) 18.18 at 14 56
,, (Lowest) 17 91 at 11.08

న్యూయార్కు మారకం

న్యూయార్కు, జూన్ 10:—

	వెనకటి ముగింపు	నేటి ముగింపు
టి. టి. న్యూయార్కు	లండనుమీద 4.08¾	4 08¾

బొంబాయి పంటలు

బొంబాయి, జూన్ 10:—

అవిసెగింజలు	(సెప్టెం)	రూ 7-12 6
వేరుసెనగలు	(సెప్టెం)	రూ 56.4-0

(అ. ప్రె)

మదరాసు ధరలు

వేరుసెనగ

చెన్నపురి, జూన్ 11:—

(531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు)

మెడిక్ పప్పు ఆఫీసురకం	36 0 0 36-8-0
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనలు గలది 1-కి) వెల చెక్కురకం	84-0-0
ఎక్సుసెల్లర్	88-0 0
టెంకాయనూనె 88 పౌనలుగల డబ్బా 1-కి	12-0-9
అముదము (మిల్ డిలివరీ) ఎక్సుసెల్లరు ఫర్ ఇంగ్లీషు కాండి 500 పౌనలు గలది 1-వ రకం	115-0-0

ధాన్యపు ధరలు

మదరాసు, జూన్ 11:—

కందిపప్పు (195 పౌ) కాన్పూరు		
,, ,,	16-14-9	17-0-9
కందిపప్పు (అగ్రా) 195	18-4-9	18-8-9
పంజాబు సెనగలు 205	17-0-9	17-4-9
,, సెనగపప్పు 215	19-14-9	20-4-9
హిందుస్తాన్ సెనగలు 200	15-4-9	15-8-9
,, సెనగపప్పు 205	18-12-9	19-0-9
స్టీమరు మైదాపిండి 195	24-4-9	24-8-9
పట్టాణీలు (200 పౌ)	14-0-9	15-0-9

బంగారు వెండి ధరలు

చెన్నపురి, జూన్ 11:—12-30 గం॥

పవరను 1-కి (బోకుధర)	37-2-0
పవరను 1 కి (చిల్లరధర)	37-4-0
మింటుబార్ గోల్డు తులు 1-కి (రెడి)	48-6-0
గోల్డుయూసా తులము 1-కి	47-14 0
సీమవెండి తులము 100-కి (రెడి)	82-0-0
వెండి ,, (వాయి)	77-0-0
వెండి తులం 1-కి	0-14-0

లకోటా ప్రశ్నలు

అయిదు ప్రశ్నలు వ్రాసి కవరులో యుంచి సీళ్లువేసి పంపిన దేవీ మహిమచే ఫలితములను వ్రాసి మీ సీళ్లకవరు సహా పంపుటకు రు. 1-8-0. శ్రీ సరస్వతీ జ్యోతిషాలయం, టౌన్‌హాల్ స్ట్రీట్, కాకినాడ.

వసంతకుసుమాకరము

రసాయనము ప్రమేహరోగములకుమంచిది తు 1 కి రూ 30.

ఆర్షరసాయనశాల, ముక్త్యాల

గర్భ బహిష్టు

నివారణము, దంపతిసుఖ, హాని లేకుండా, నిశ్చయముగా పనిచేయును. శాశ్వతముగా అలుటకు రు. 4-4-0. తాత్కాలికముగ 6 మాసములకు రు. 1-4-0. ప్రసవము, సులభమయిన ప్రసవము. 24 గంటలలో పూర్తిప్రసవము. వెల రు. 2-5-0. కాంట్రాక్టుకూడ తీసికొనబడును. డాక్టరు రిజిష్టర్డు మార్కు కరపత్రమును చూడుము. బాబులు యింగ్లీషులో వ్రాయుము.

KAVIRAJ M. KAVYATIRTHA (Jalpaiguri).
Branch:70, CORNWALLIS ST, Calcutta.

"రికార్డు"

నవనాగరికస్త్రీలకు శ్రేష్ఠమైనగడియారము

సైజు 5¼"

అసాధారణ సౌందర్యము గల స్త్రీల గడియారము — ఆధునికమైనది శ్రేష్ఠమైన లివర్ మూవ్‌మెంటు బాగుగా మెరుగుపెట్టబడినది. 15 కె. పురాళ్లతో అమర్చబడినది.

3 సంవత్సరములు గ్యారంటీ

18 క్యా॥ రోల్డుగోల్డు రు. 150/-
9 క్యా॥ రోల్డుగోల్డు రు. 100/-

జిలాల్ అండ్ సన్సు,
40, 46, రతన్ బజార్, మద్రాసు.
బ్రాంచీలు:-హైదరాబాదు (డక్కన్), మౌంటురోడ్డు, కంటీవరం.

చ్యవనప్రాసలేహ్యం

క్షయ, దుర్బలత్వము, దగ్గు, కఫము మొ॥వాటిని ఖండించి రక్తవృద్ధినిచ్చును. తు॥ 20కి॥రు 1/4 పోస్టేజి ప్రత్యేకము. పి. శి. ఏ. అండు కో, ఆయుర్వేదసమాజం, పెరికేపి, నెల్లూరుజిల్లా.

2 బిళ్లలు

లేక 10 చుక్కలు మిమ్ము శక్తివంతముగా జేయును

మిమ్ముల శక్తివంతముగా జేయుటకు ఫాస్ఫరైన్ శ్రేష్ఠమైన టానిక్. మీరు కృశించినట్లు, మత్తుగాను నున్నట్లు కనుపించినపుడు అది సత్తువ చేకూర్చును. మీరు కోల్పోయిన బలము, సత్తువ, జీవశక్తి తిరిగి చేకూర్చును. నిజముగా గొప్ప టానిక్ అయిన యీసీసా నొకదానిని తెచ్చుకొనుడు.

PHOSFERINE

ఫాస్ఫరైన్

నరముల అలసటవలన కల్గిన బాధలన్నిటిని పోగొట్టును.

ప్రొప్రైటర్లు:
ఫాస్ఫరైన్ (ఆష్టన్ & పార్సన్స్) లిమిటెడ్
వాటర్‌హౌస్, ఇంగ్లాండు.

Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty St., Madras.